ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అశోక్‌కు ఘన సన్మానం

మహాదేవపూర్: ఆగస్టు 18(వుదయం ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షులుగా కట్కం అశోక్ ఎన్నికైన సందర్భంగా ఫెర్టిలైజర్ అసోసియేషన్ మహాదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అశోక్ కు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు అశోక్ ను శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలిపారు. రైతులు, వ్యాపారులు మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫెర్టిలైజర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కడార్ల శంకర్,ఆకతోట రాజ్ కుమార్, వెన్నపురెడ్డి వెంకట్ రెడ్డి, గయా సంతోష్, కొంతం సంపత్, తడకల సంపత్, గోనె కృష్ణ రావు, పుట్ట శ్రీనివాస్, తడకల రమాదేవి,తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై పరిశీలన

జయశంకర్ భూపాలపల్లి:, ఆగస్టు 18(వుదయం జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రణాళిక ప్రాజెక్టు మానిటరింగ్ అధికారి కౌసల్యా దేవి మంగళవారం మహదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామపంచాయతీని సందర్శించారు.ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి ఎడపల్లి గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను పరిశీలించారు. తగు సూచనలు అందించి అన్ని గ్రామపంచాయతీలలో కూడా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు.గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, విద్య, ఆరోగ్యం, ఉపాధి, నీటి సంరక్షణ, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలను పరిశీలించారు. గ్రామ అవసరాలను గుర్తించి,వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని అధికారులకు తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలు మరియు భవిష్యత్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు.అనంతరం ఎడపల్లి గ్రామపంచాయతీలో వి.బి.జి. రాంజీ పథకం కింద ఫారంపాండ్ నిర్మాణానికి కూలీల ద్వారా చేపట్టుటకు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బాలకృష్ణ, అదనపు డిఆర్డిఓ సురేష్, జిల్లా డిఎల్‌పిఓ మల్లికార్జున్ రెడ్డి, ఎంపీడీవో ఏ. రవీంద్రనాథ్, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి రాధిక రెడ్డి, ఏఈపీఆర్ మరియు మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్లు, వి.బి.జి. రాంజీ ఏపీవో శ్రీనివాస్ తోపాటు ఎడపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మోతే నీలా రాణి, ఉపసర్పంచ్ గోగుల కృష్ణ, పంచాయతీ కార్యదర్శి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి)

చెన్నారావు పేట మండల కేంద్రం లో జననేత బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి నర్సంపేట అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మండల నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దొంతి కి మండల ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల కేంద్రం లో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు సిద్దన రమేష్ స్థానిక సర్పంచ్ కంది శ్వేతా క్రిష్ణ చైతన్య రెడ్డి ల ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లు మాజీ ఎంపీపీ జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మండల ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఆయా గ్రామాల సర్పంచ్ లు మార్కెట్ డైరెక్టర్లు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు సొసైటీ డైరెక్టర్లు ఆయా గ్రామాల ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ మహిళ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు రెడ్డి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా భగవంతుడు శక్తిని ప్రసాదించాలని దేవోజు తిరుమల సదానందం ఆకాంక్షించారు. నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, ఎమ్మెల్యే సహకారంతో 18వ వార్డులో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తికావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్కర్స్ రమేష్, 18వ వార్డు అధ్యక్షుడు బీట్ల మనోహర్, వార్డు ప్రధాన కార్యదర్శి దేవోజు హేమంత్, ఉపాధ్యక్షుడు నకినబోయిన మహేష్, యూత్ అధ్యక్షుడు బత్తుల కిట్టు, పొగాకు సాంబయ్య, పడాల పురుషోత్తం, నల్లెడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవోజు

నర్సంపేట వుదయం ప్రతినిధి ఆగస్టు 18.

నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నర్సంపేటలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవ

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి

పర్వతగిరి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు

పర్వతగిరి , ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండలంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ తదితర పథకాలపై కాంగ్రెస్ సర్కార్ కుట్రసిస్తుందని ఆ పథకాలను కొనసాగించడం తోపాటు తులం బంగారం అందించాలని డిమాండ్ చేస్తూ పర్వతగిరి మండల కార్యాలయం ముందు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బయటాయించి నినాదాలు చేశారు.

అనంతరం తహసిల్దార్ కార్యాలయం సూపర్డెంట్ లకు వినతిపత్రం అందచేశారు. అనంతరం పర్వతగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... పేద,మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే కొనసాగించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్,ఏయంసీ మాజీ వైస్ చైర్మన్ ఏదుదొడ్ల జితేందర్ రెడ్డి, ఏయంసీ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్, మాజీ జడ్పీటీసీ లునావత్ పంతులు,మాజీ మండల అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్,స్థానిక మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు, సర్పంచ్ లు ఏర్పుల శ్రీనివాస్, రాయభరపు వివేక్, దెక్క కుమారస్వామి, మండల నాయకులు చీమల భిక్షపతి,అమదగని రాజు యాదవ్,బానోత్ వెంకన్న,గంధం బాలరాజు, చింతల శ్రీనివాస్,బొట్ల మధు,జనార్దన్ రెడ్డి,జూల్లపెల్లి దేవేందర్ రావు,ధర్నోజ్ దేవేందర్ చారి,బూర శ్యామ్ గూడ నరేందర్ వర్మ,బల్లె వెంకటరాజ్,బొట్ల కిష్టయ్య,మెరుగు వెంకటేశ్వర్లు,కొప్పు రాజు, చింతపట్ల సునీల్ రావు,దొమ్మటి రాజు,మసాని వెంకట్,బొట్ల భాస్కర్ జంగా వీరమల్లు,ఇస్లావత్ హరీష్,దబ్బేట నరేష్,కిషన్ ముదురుకోళ్ల రాజు, శ్రీకాంత్,దాడి వినయ్,మాడుగుల అఖిల్,చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి పుట్టినరోజు వేడుకలు

ఖానాపురం, ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి):

రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పుట్టినరోజు వేడుకలు మండలంలోని బుధరావుపేట గ్రామంలోని అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి పుట్టినరోజు సందర్భంగా ముఖ్య అతిథులుగా నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, సర్పంచులు పెసరు రాణి, ఎలగందుల రాజు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెడికాక ఉపేందర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యుడు బాలు, నాయకులు ఎస్కే లాల్ సాబ్, మారగాని లింగయ్య, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీల మేరకు తులం బంగారం ఇవ్వాలి

- కల్యాణ లక్ష్మి,షాదీముబారక్ పథకాలను అమలు చేయాలి
- రిపోర్టర్ పై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి

భూపాలపల్లి:ఆగస్టు 17(వుదయం విలేకరి)

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బిఆర్ఎస్ మహిళా విభాగంలో చేపట్టిన భారీ ధర్నా,రాస్తారోకో కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు రిపోర్టర్ పై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరించి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి పదేళ్లపాటు అమలు చేసిందన్నారు అయితే ప్రస్తుత ప్రభుత్వం కోర్టుల్లో సరైన వాదనలు వినిపించకపోవడంతో పథకంపై ఆంక్షలు వచ్చే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.పథకాన్ని యథావిధిగా కొనసాగించడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సాయం,రైతు బీమా వంటి హామీలను కూడా అమలు చేయాలన్నారు. రైతు బీమా ప్రీమియం చెల్లించకపోవడం తో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ప్రభుత్వాన్ని విమర్శించడానికే సమయం కేటాయించకుండా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని సూచించారు తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటాన్ని గుర్తించాలని అన్నారు.

రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రైతులకు సాగునీరు, ఎరువులు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాటలతో, ఎదురుదాడులతో ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి తప్పించుకోలేదని మాజీ ఎమ్మెల్యే గండ్ర హెచ్చరించారు. ఇప్పటికైనా వాస్తవాలకు దగ్గరగా పాలన సాగిస్తూ ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అశ్వితకు మాజీ ఎమ్మెల్యే ఘన సన్మానం

మహాదేవపూర్:

ఆగస్టు 18(వుదయం ప్రతినిధి)

నీట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 649 ర్యాంక్ సాధించిన దాసరి అశ్విత ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పుట్ట శైలజ మంగళవారం రాజా గృహంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పుట్ట దంపతులు అశ్వితను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీపతి బాపు, కేదారి గీత, యండి అలీమ్ ఖాన్, చేకూర్తి శ్రీనివాస్, లావణ్య, చిలుక సునీత పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

హనుమకొండ, ఆగస్టు 18 (వుదయం జిల్లా ప్రతినిధి) :

సామాజిక సమానత్వం, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, కలెక్టర్, అదనపు కలెక్టర్ రవిలతో కలిసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం, దోపిడీకి వ్యతిరేకంగా పాపన్న గౌడ్ చేసిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ఆలయ పునర్నిర్మాణంలో కీలక ఘట్టం

- పాత గర్భగుడి కూల్చివేత పూర్తి
- రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు

మహాదేవపూర్:ఆగస్టు 18(వుదయం ప్రతినిధి)

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనుల్లో భాగంగా కీలక ఘట్టం చోటుచేసుకుంది. ఆలయ పాత గర్భగుడి నిర్మాణాన్ని నిపుణుల పర్యవేక్షణలో పూర్తిగా కూల్చివేశారు. ఆలయ పునర్నిర్మాణ పనుల్లో భాగంగానే పాత నిర్మాణాన్ని తొలగించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కాళేశ్వరం ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. ఇందులో భాగంగా ఆలయ చైర్మన్ అవధాని మోహన్ శర్మ, ఈఓ మహేష్, ఆర్&బి డీఈ దేవేందర్ ల ఆధ్వర్యంలో నిపుణుల సూచనలతో పర్యవేక్షణతో పోక్లెయినర్ సహాయంతో గర్భగుడి పాత నిర్మాణాన్ని జాగ్రత్తగా తొలగించారు.చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనుల కోసం రూ.198 కోట్ల నిధులు కేటాయించిన విషయం తెలిసిందే.ఈ నిధులతో ఆలయ పునర్నిర్మాణంతో పాటు భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, ఆలయ పరిసరాల అభివృద్ధి, ఇతర సౌకర్యాలను మెరుగుపరిచే పనులు చేపట్టనున్నారు.

గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన కళాశాల విద్యార్థికి సన్మానం

ఖానాపురం, ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి):

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలొ ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఉప్పు హనీ తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని థామస్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియం నందు వరల్డ్ కరాటే అసోసియేషన్ వారు నిర్వహించిన గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ నందు బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ లొ రికార్డు సాధించిన ఉప్పు హనీని జిల్లా ఇంటర్ విద్య అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్, కళాశాల ప్రిన్సిపాల్ బండారి సదానందం, అధ్యాపక బృందం సిబ్బంది హర్షం వ్యక్తం చేసి శాలువాతో కళాశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ

అంతర్జాతీయ స్థాయిలో మన కళాశాల విద్యార్థిని గుర్తింపు పొందడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలుపుతూ. ఈ విజయం ప్రభుత్వ విద్యాసంస్థల ప్రతిభకు విద్యార్థుల సామర్థ్యానికి నిదర్శనమని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తో పాటు కళాశాల అధ్యాపక బృందం సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- చిట్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం
- పలు పార్టీలు, ప్రజాసంఘాల నాయకుల సంఘీభావం

చిట్యాల, ఆగస్టు 18:(వుదయం ప్రతినిధి)

చిట్యాల మండల కేంద్రంలోని ఆర్ బి న్యూస్ జర్నలిస్ట్ పుల్ల రవితేజ పై ఆదివారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి అతనిపై మరియు అతని కుటుంబం పై విచక్షణ రహితంగా దాడి చేసి ఇంట్లో ఉన్న సామాగ్రిని ధ్వంసం చేశారు.ఈ ఘటనను ఖండిస్తూ మంగళవారం చిట్యాల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాట్రేవుల ఐలన్న, క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు, ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసే జర్నలిస్టులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు వృత్తిలో భాగంగా వార్తలు సేకరించి ప్రజలకు అందించడమే జర్నలిజం కర్తవ్యం అని అలాంటి జర్నలిస్టులపై దాడి చేయడం సరికాదు అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇలాంటి భౌతిక దాడులు జరగలేదు అని అన్నారు.దాడి చేసిన దుండగులను గుర్తించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ధర్నా కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి కట్కూరి రమేష్, రాజశేఖర్, గుర్రపు రాజమౌళి, సంపత్, రాజేందర్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు పుల్ల మల్లయ్య తదితరులు పాల్గొని సంఘీభావం తెలుపుతూ జర్నలిస్టులపై దాడులు ఆపాలని, ప్రెస్ ఫ్రీడమ్‌కు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.

ఉచిత వైద్య శిబిరం

నల్లబెల్లి, ఆగస్టు 18(వుదయం):

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో (కేజీబీవీ) మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మండల వైద్యాధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ నిఖిల నేతృత్వంలో విద్యార్థినులకు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. ఈ శిబిరంలో మొత్తం 60 మంది విద్యార్థినులను పరీక్షించగా, వారిలో 10 మంది జ్వరంతో బాధపడుతున్నట్లు వైద్యులు గుర్తించారు. బాధితులకు తక్షణమే రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ. వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో పాటు ఏఎన్ఎమ్ మాధవి, ల్యాబ్ టెక్నీషియన్ రాము, ఆశా కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయినులు అనిత, సుమతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు రవితేజపై దాడి దుర్మార్గం

నిశిధర్ రెడ్డి

భూపాలపల్లి ఆగస్టు 18 వుదయం ప్రతినిధి

జయశంకర్ భూపాలపల్లి చిట్యాల మండలం చెందిన జర్నలిస్టు రవితేజపై జరిగిన దాడిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి అత్యంత తీవ్రంగా, ఘాటుగా, ఆగ్రహంతో ఖండించారు. భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవితేజను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏడునూతుల నిశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుపై దాడి చేయడం అంటే నేరుగా ప్రజాస్వామ్య గొంతును కిరాతకంగా నులిమేయడమేనని తీవ్రంగా మండిపడ్డారు. వార్తలు రాసినందుకే జర్నలిస్టును లక్ష్యంగా చేసుకోవడం, ఆయన కుటుంబ సభ్యులను బెదిరించడం, దాడికి పాల్పడడం, అంతే కాకుండా కులం పేరుతో దూషించడం పూర్తిగా అమానుషం, అత్యంత హేయమైన, పాశవికమైన చర్యగా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి ఎరుకల గణపతి జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్ తాడికొండ రవి కిరణ్ పెండ్యాల రాజు ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజు నాయక్ సీనియర్ నాయకులు కొమురయ్య సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి తదితరులున్నారు.

రైతు బీమాపై స్పష్టత ఇవ్వాలి

తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు కిషన్ రావు

పరకాల ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి):

రైతు కుటుంబాలకు భరోసానిచ్చే రైతు బీమా పథకాన్ని ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు కోరారు. మంగళవారం పరకాలలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్‌చంద్రను కలిసి రైతుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కిషన్‌రావు మాట్లాడుతూ రైతు బీమా రైతు కుటుంబాలకు ఎంతో భరోసా కల్పిస్తుందని, రైతుకు అనుకోని ప్రమాదం జరిగితే బీమా రక్షణ లేక కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని అన్నారు. అర్హులైన రైతులందరికీ బీమా రక్షణ కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. రైతు బీమాపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను కోరారు. కార్యక్రమంలో పరకాల ఏడీఏ అభిలాష్‌వర్మ, నడికూడ ఏవో జైసింగ్, రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు చౌల రామారావు, నాగూర్ల రాజీరు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

**ఖానాపురం, ఆగస్టు 18 (వుదయం

ఎల్‌నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి, వుదయం ప్రతినిధి

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో జిల్లాలో సాగునీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరం గల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశాన్ని ఇరిగేషన్, వ్యవసాయ, భూగర్భ జలాలు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లాలోని చెరువుల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, ప్రస్తుతం చెరువులలో సుమారు 80 శాతం మేర నీటి కొరత ఉన్న నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరం ఉన్న పంటలపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మొగ్గు చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా చెరువుల్లోని నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యతపై సమగ్ర వివరాలను సేకరించి, వాటి ఆధారంగా రైతులకు పంటల ఎంపికపై సూచనలు అందించాలని అన్నారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు, గ్రామాల వారీగా నీటి లభ్యతను వివరించి, పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు చూడాలన్నారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ రవీందర్, వ్యవసాయ, భూగర్భ జలాలు, ఇరిగేషన్ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఫార్మర్స్ ఫౌండర్స్ కార్యక్రమం

NI-MSME, Cinica Creators Council మరియు Cinematica Expo సంయుక్తంగా నిర్వహిస్తున్న "Frames of Founders" కార్యక్రమం ద్వారా తెలంగాణలోని పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, MSME యజమానులు, యువ పారిశ్రామికవేత్తలు మరియు క్రియేటివ్ రంగాల ప్రతిభావంతుల విజయగాథలను గుర్తించి, ప్రోత్సహించి ప్రపంచానికి పరిచయం చేయడం లక్ష్యంగా Creative Entrepreneurship & MSME Awareness Workshops నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో Udyam Registration, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, రుణాలు, గ్రాంట్లు, సబ్సిడీలు, Startup & Innovation, Funding, Business Growth, Branding, Marketing మరియు Export అవకాశాలపై అవగాహన కల్పించనున్నారు. గౌరవ జాయింట్ డైరెక్టర్ & జనరల్ మేనేజరు జిల్లా పరిశ్రమల కేంద్రం శ్రీ. పి. రవీందర్ గారి ఆదేశాల మేరకు, RAMP కార్యక్రమంలో భాగంగా

యాదాద్రి భువనగిరి జిల్లా లో కూడా ఈ నెల 31వ తేదీన "Frames of Founders" కార్యక్రమాన్ని జిల్లా EDC ఆధ్వర్యంలో ఆలేరు మహిళా సమాఖ్య మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరుగుతుందని ఈడిసి మేనేజరు కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ తెలిపారు. జిల్లాలోని విద్యార్థులు, యువ పారిశ్రామికవేత్తలు, MSMEలు, స్టార్టప్‌లు, మహిళా పారిశ్రామికవేత్తలు, కంటెంట్ క్రియేటర్లు మరియు యూట్యూబర్స్ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ క్రియేటివ్ రంగాలకు చెందిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయ అవకాశాలు మరియు వ్యాపార అభివృద్ధిపై అవగాహన పొందడంతో పాటు, తమ విజయగాథలను "Frames of Founders" వేదిక ద్వారా పరిచయం చేసుకునే అవకాశం పొందవచ్చు. https://docs.google.com/forms/d/e/1FAIpQLSejd Bz3tiEHDCa3tOnXfgh-BegbjCpYpq7K0aCiHmz5kRC6SA/formResponse

ఈడీసీ మేనెజర్ రంజిత్ కుమార్ 9347880615 ,అసిస్టెంట్ మేనెజర్ మహేష్ 8187829208

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటం వద్దు

సూర్యాపేట ఆగస్టు 18: వుదయం ప్రతినిధి

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును కార్పొరేట్ సంస్థల అవసరాలకు తాకట్టు పెట్టొద్దని, శక్తి పథకాన్ని రద్దు చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ఫర్ ఉమెన్ కళాశాల నుండి కల్నల్ సంతోష్ చౌరస్తా మీదుగా ఎస్ వి కళాశాల వరకు పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం శక్తి పథకాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం అమలులో ఉన్న ఎస్ బి టి ఇ టి విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరారు. డిప్లొమా పూర్తయిన తర్వాత ప్రవేశ పరీక్షలు, లాటరల్ ఎంట్రీ ద్వారా http://B.Tech లో చేరే అవకాశం ప్రస్తుత విధానంలో ఉందని, కానీ కొత్తగా ప్రవేశ పెట్టిన శక్తి పథకంతో ఈ అవకాశాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 3 సంవత్సరాల పాటు డిప్లొమా చదివిన తర్వాత విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలనే ఆశయంతో ఉన్నారని, వారి తల్లిదండ్రులు ఆర్థికంగా భారం మోస్తున్నారని గుర్తు చేశారు. స్కిల్ పేరుతో సాంకేతిక విద్యను నిర్వీర్యం చేసే చర్యలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డిప్లొమా విద్యార్థులు ఇతరుల కింద పనిచేసేవారిగా మాత్రమే మిగిలిపోకుండా, ఉన్నత విద్యలో ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలన్నారు. ఇది సూర్యాపేట సమస్య మాత్రమే కాదు, రాష్ట్రంలోని అన్ని డిప్లొమా విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఆందోళనలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో రిషిత, సాహితీ, హాసిని, రక్షణ, నవీన, గాయత్రి, సుహాని, సిరివెన్నెల, మనీషా, రుచిత, బ్లెస్సీ తదితర విద్యార్థినులు పాల్గొన్నారు.

చర్ల పోలీస్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్

- **400 మీటర్ల ట్రాక్‌పై పరుగుల పోటీలు..**
- **రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక**

చర్ల, ఆగస్టు 18: (వుదయం ప్రతినిధి)

చర్ల పోలీస్ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఒలింపిక్స్ జెండాను ఊపి పరుగుపందెం పోటీలను చర్ల సీఐ రాజువర్మ, ఎస్సై నర్సిరెడ్డి, , జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ మహీధర్ ప్రారంభించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఈ సెలెక్షన్స్‌కు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులు ఈనెల 26, 27 తేదీలలో వరంగల్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించనున్నారు.

చర్లకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన పోలీస్ గ్రౌండ్

ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ మహీధర్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని హెడ్‌క్వార్టర్స్‌లో తప్పితే ఇంత చక్కటి క్రీడా మైదానం మరెక్కడా లేదని ప్రశంసించారు. చర్ల పోలీస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన 400 మీటర్ల ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెటిక్స్ ట్రాక్ జిల్లా స్థాయి పోటీల నిర్వహణకు ఎంతో అనువుగా ఉందన్నారు.

చర్లలో ఇలాంటి అత్యుత్తమ క్రీడా మైదానం అందుబాటులోకి రావడానికి ప్రత్యేకంగా కృషి చేసిన సీఐ రాజువర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ్‌లను మహీధర్ అభినందించారు. పోలీస్ శాఖ చొరవతో క్రీడాకారులకు మంచి వేదిక లభించడం అభినందనీయమన్నారు. ఈ మైదానం భవిష్యత్‌లో మరెందరో క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీర్చిదిద్దేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈశ్వర్, శ్రీను, వెంకటనారాయణ, జిల్లా అథ్లెటిక్స్ కోచ్‌లు నాగరాజు, ప్రసాద్, రవీందర్ తదితర కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలి

క్రమశిక్షణతోనే విజయం సాధ్యం: సర్పంచ్ పూజారి సామ్రాజ్యం

చర్ల, ఆగస్టు 18: (వుదయం ప్రతినిధి)

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని, క్రమశిక్షణతోనే ఇది సాధ్యమవుతుందని చర్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం అన్నారు. యువజన కాంగ్రెస్ నాయకుడు వల్లి శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా ఆయన స్నేహితులు, 2003–04 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయానికి 50 కిలోల బియ్యం, 20 స్టీల్ ప్లేట్లు, పండ్లు, స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సామ్రాజ్యం మాట్లాడుతూ విద్యార్థులు ఇతర వ్యాపకాలపై దృష్టి పెట్టకుండా చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. దాతల సహకారంతో నిర్వహిస్తున్న విద్యార్థి నిలయానికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ కోరారు. కార్యక్రమంలో వల్లి శ్రీకాంత్, జవ్వాది మురళీకృష్ణ, పాసికంటి సంతోష్, బాజీ, గౌస్ పాషా, ఆలం సతీష్, గంప మాణిక్యాలరావు, కొండేటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మధిరలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

మధిర, ఆగస్టు 18:

మధిర పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను మధిర గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం కోసం, నిరుపేదల హక్కుల కోసం పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన పోరాట పటిమ,ఆశయాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల సాధనకై పాపన్న అందించిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గాలి ప్రసాద్ గౌడ్,వంగాల చంద్రన్న గౌడ్,మరీదు పరమయ్య గౌడ్,వంగూరి అజిత గౌడ్, తోట రూపస్ గౌడ్, సువర్ణ కంటి సూర్య చందర్ గౌడ్, ఇ. రామకృష్ణ గౌడ్, ఇ. ధనుష్ గౌడ్, పి. రాజేష్ గౌడ్, పి.హరికృష్ణ గౌడ్,ఇటికాల అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాలల విద్యకు తోడ్పాటు కుటుంబాల బలోపేతానికి బలమైన అడుగు

- **ట్యూషన్ సెంటర్ ద్వారా పిల్లలకు విద్యా సహాయం**
- **బలమైన కుటుంబకార్యక్రమం ద్వారా కుటుంబాలకు సమగ్ర అండ క్రీడ్ మినిస్ట్రీస్**

జంగారెడ్డిగూడెం , ఆగష్టు 18: (వుదయం ప్రతినిధి)

పిల్లల భవిష్యత్తును మెరుగుపరచడంతో పాటు, వారి కుటుంబాలను కూడా బలోపేతం చేయాలనే లక్ష్యంతో క్రీడ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో తిరుమలాపురం గ్రామం లోని ట్యూషన్ సెంటర్ ద్వారా బలమైన కుటుంబ" కార్యక్రమం నిర్వహించబడుతున్నాయి. ట్యూషన్ సెంటర్ ద్వారా పిల్లలకు పాఠశాల విద్యలో అదనపు సహాయం, చదువులో మార్గదర్శకత్వం మరియు అవసరమైన జీవన నైపుణ్యాలను అందిస్తున్నారు. పిల్లలు తమ చదువులో మెరుగుపడటమే కాకుండా, ఆత్మవిశ్వాసంతో తమ భవిష్యత్తు లక్ష్యాల వైపు ముందుకు సాగేందుకు ఈ కేంద్రం సహాయపడుతోంది. పిల్లల అభివృద్ధికి కేవలం విద్యా సహాయం మాత్రమే సరిపోదని గుర్తించిన సంస్థ, "బలమైన కుటుంబ" కార్యక్రమం ద్వారా కుటుంబాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తోంది. కుటుంబ సభ్యుల మధ్య మంచి సంబంధాలు, సమర్థవంతమైన సంభాషణ, పిల్లల పెంపకం, ఆరోగ్యం, పోషణ, ఆర్థిక నిర్వహణ, జీవనోపాధి, భావోద్వేగ ఆరోగ్యం కుటుంబ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై కుటుంబాలకు శిక్షణ మార్గదర్శకత్వం అందిస్తున్నారు. "బలమైన పిల్లలకు బలమైన కుటుంబాలు అవసరం" అనే ఆలోచనతో, పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల సామర్థ్యాలను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. కుటుంబాలు తమ బలాలను గుర్తించి, తమ భవిష్యత్తు కోసం లక్ష్యాలను ఏర్పరచుకుని, స్వయం సమృద్ధి వైపు అడుగులు వేయడానికి ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా క్రీడ్ మీనిస్ట్రీస్ సంస్థ "పిల్లల కోసం మాత్రమే కాదు – పిల్లలతో పాటు వారి కుటుంబాల కోసం కూడా" సేవలను అందిస్తోంది. విద్య, కుటుంబ సంబంధాలు, ఆరోగ్యం, ఆర్థిక స్థిరత్వం జీవన నైపుణ్యాలను కలిపి అందించడం ద్వారా సమాజంలో బలమైన, ఆరోగ్యకరమైన కుటుంబాలను నిర్మించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

సీసీ కెమెరాలు ధ్వంసం, పోలీసు విధులకు ఆటంకం

కౌన్సిలర్ సహా 6 మంది రిమాండ్ : సిఐ రాజశేఖర్

సూర్యాపేట ఆగస్టు 18: వుదయం ప్రతినిధి

ప్రజా భద్రతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ హెచ్చరించారు. చివ్వెంల మండలం బిబిగూడెం గ్రామంలో కమ్యూనిటీ సీసీ కెమెరాలను ధ్వంసం చేసి, పోలీసు విధులకు ఆటంకం కలిగించిన ఘటనలో 3వ వార్డు కౌన్సిలర్ సహా 6 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. సోమవారం రాత్రి బిబిగూడెం గ్రామం – సూర్యాపేట మున్సిపాలిటీ 3వ వార్డులో ప్రజా భద్రత కోసం ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీ కెమెరాలను కొంతమంది ధ్వంసం చేస్తున్నారని డయల్ 112 ద్వారా సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే చివ్వెంల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. ఈ ధ్వంసానికి పాల్పడిన వారిని స్థానిక కౌన్సిలర్ పడిదల సైదులు మరియు అతని అనుచరులుగా గుర్తించారు. పోలీసులు అడ్డుకునేందుకు వెళ్లగా కౌన్సిలర్, అతని వెంట ఉన్న వ్యక్తులు పోలీసు విధులకు ఆటంకం కలిగించారు. దీనిపై చివ్వెంల పోలీసు స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. మొత్తం 6 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ రాజశేఖర్ తెలిపారు. విలేకరుల సమావేశంలో చివ్వెంల ఎస్సై మహేష్, ఎస్సై–2 వెంకన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

మునగాల, ఆగస్టు 18 (వుదయం):

మునగాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామపంచాయతీల నుంచి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, పెన్షన్ దరఖాస్తులు, డీపీడీపి యాక్షన్ ప్లాన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ విధానాన్ని మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో కె. మహాలక్ష్మి మంగళవారం పరిశీలించారు. దరఖాస్తుల వివరాలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్‌లో నమోదు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను పరిశీలించి, ప్రజల సమస్యలను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, జూనియర్ అసిస్టెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు

సివిల్ ఏజీఎంతో ఐఎన్‌టీయూసీ నాయకుల చర్చ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి)

కొత్తగూడెం ఏరియా సివిల్ ఏజీఎంను ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎం.డి. రజాక్, సివిల్ డిపార్ట్‌మెంట్ ఏరియా ఫిట్ సెక్రటరీ శ్రీ మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ నాయకులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా సివిల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఏజీఎం దృష్టికి తీసుకెళ్లి, వాటిపై సమగ్రంగా చర్చించారు. కార్మికుల సమస్యలకు సంబంధించిన పలు అంశాలతో కూడిన మెమోరాండంను ఏజీఎంకు సమర్పించారు. కార్మికుల సమస్యలపై ఏజీఎం సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు, సివిల్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తండ్రి, కొడుకు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మునగాల, ఆగస్టు 18 (వుదయం):

మునగాల మండలం ఆకుపాముల గ్రామానికి చెందిన గౌరారపు ఎలమంద, గౌరారపు లింగయ్య తండ్రి కొడుకులు ఇటీవల ముకుందాపురం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మునగాల నుంచి ఆకుపాముల గ్రామానికి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వారు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంగళవారం ఆకుపాముల గ్రామంలోని మృతుల కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఘటన వివరాలను తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ వసుంధర రమేష్ రాజు, పోలంపల్లి వీరేందర్, మాజీ సర్పంచ్ కేశగాని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, నరసింహపురం గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల జానకిరెడ్డి, ఎలక నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధిర ఔటర్ రింగ్ రోడ్డు రైతులకు నష్టపరిహారం పెంచాలని కలెక్టర్ కు బీజేపీ వినతిపత్రం

మధిర, ఆగస్టు 18, వుదయం ప్రతినిధి:

మధిర ఔటర్ రింగ్ రోడ్డు రైతులకు నష్టపరిహారం పెంచాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా కిసాన్ మోర్చా మరియు బిజెపి మధిర మండల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.మధిర సమీపంలో ప్రభుత్వం తల పెట్టిన ఔటర్ రింగ్ రోడ్డు కు భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ విలువ ఆధారంగా నష్టపరిహారం ఇవ్వాలని,భూమిలో ఉన్న బావులకు బోరులకు చెట్లకు శుభాభి జామాయిల్, పామాయిల్ తోటలకు విడిగా నష్టపరిహారం అందించాలని వినతిపత్రంలో కోరారు.రైతులతో ఆర్డీవో సమావేశం దృష్ట్యా రైతులతో సమావేశాన్ని గ్రామాలలోని ఏర్పాటు చేయాలని రైతులను ఖమ్మం రమ్మనడం భావ్యం కాదని తెలిపారు.రోడ్డు నిర్మాణం, దానికి సంబంధించిన డిపిఆర్ ఇతరత్రా వివరాలు తెలియజేయకుండా భూములు సేకరించడం కాకుండా మొత్తం ఔటర్ రింగ్ రోడ్డు భూములు సేకరించిన తర్వాతనే రోడ్డు నిర్మాణ పనులను మొదలు పెట్టాలని,రైతులకు మార్కెట్ విలువ ప్రకారం పూర్తిస్థాయిలో 40 లక్షలు ఎకరానికి అష్టపరిహారం చెల్లించే విధంగా రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు.రైతులకు ఇబ్బందులు వచ్చినప్పుడు రెవిన్యూ శాఖ తక్షణమే స్పందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నరుకుల్ల వెంకటేశ్వరరావు,బిజెపి మధిర మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మండెపూడి వీర నాగేశ్వరరావు,కిసాన్ మోర్చా నాయకులు చింతనిప్పు రామారావు, పెంట్యాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

భూస్వాముల అన్యాయానికి ఎదురునిలిచిన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, (వుదయం ప్రతినిధి):

బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

మునగాల, ఆగస్టు 18 (వుదయం):

మునగాల మండల కేంద్రంలో బహుజన చక్రవర్తి, వీరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వెంకయ్య గౌడ్, మామిడి శ్రీను గౌడ్, నారగాని వెంకన్న గౌడ్, పరుశురాములు గౌడ్, గండు అంజయ్య గౌడ్, మండవ శ్రీను, మండవ శ్రీనివాస్ గౌడ్, గుండు నాగేశ్వర రావు గౌడ్, నారగాని గోపి గౌడ్, కుక్కడప్పు లక్ష్మయ్య గౌడ్, అమరగాని శ్రీను గౌడ్, మండవ శేషు గౌడ్, కృష్ణ గౌడ్, బత్తిని సూరి గౌడ్, బత్తిని రామకృష్ణ గౌడ్, నారగాని అశోక్ గౌడ్, బత్తిని నాగరాజు గౌడ్, బత్తిని శీను గౌడ్, కాసాని వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట ఆగస్టు 18: వుదయం ప్రతినిధి

తొలి తెలుగు దళిత బహుజన విప్లవ వీరుడు, తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకలను సూర్యాపేటలో ఘనంగా నిర్వహించారు. మూడున్నర శతాబ్దాల క్రితమే భూస్వాములు, నిజాం, మొగల్ సామ్రాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడి 12 వేల సైన్యంతో అనేక కోటలను నిర్మించిన గొప్ప పోరాట యోధుడు, రాజనీతిజ్ఞుడు పాపన్న అని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై. వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా తదితరులు మాట్లాడుతూ.. పాపన్న స్ఫూర్తితో బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరి భాగస్వామ్యంతో ఇదే కోర్టు చౌరస్తా వద్ద సర్దార్ పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని, వచ్చే జయంతి నాటికి ఏర్పాటు పూర్తి చేయాలని పార్టీలకు అతీతంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు రాజా, జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు బూర బాల సైదులు గౌడ్, కౌన్సిలర్లు బైరు శైలేందర్ గౌడ్, అంగిరేకుల నాగార్జున, మాజీ జెడ్పిటిసి జీడి భిక్షం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హుస్సేన్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు చల్లమల్ల నరసింహ, సిపిఐ మహిళా నాయకురాలు అనంతుల మల్లీశ్వరి తో పాటు వివిధ సంఘాల నాయకులు, భారీ సంఖ్యలో గౌడ, బహుజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వాటర్ బాటిళ్లు , గొడుగులు అందజేత

అనంతగిరి ఆగస్టు 18 వుదయం

గొండ్రియాల గ్రామవాసి గుం

వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

- ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

భూపాలపల్లి: ఆగస్టు 18(వుదయం విలేకల)

తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను, తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోగులకు అందుతున్న సేవలు, మందుల లభ్యత తదితర అంశాలను ఆయన పరిశీలించారు.పీ హెచ్‌సీకి వైద్య సేవలకు వచ్చిన జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాము, తేలు కాటుకు అవసరమైన అత్యవసర ఔషధాలను అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ, పెండింగ్ అంశాలు, రైతులకు సంబంధించిన సమస్యలు, పరిష్కరించాల్సిన అంశాలపై తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణకు సంబంధించిన ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే తాడిచర్ల డేంజర్ జోన్‌కు సంబంధించిన విచారణ అంశాలపై కూడా జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విచారణకు సంబంధించిన రికార్డులు, నివేదికలు,

పెండింగ్ అంశాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం ఆర్డిఓ రవీందర్, శిక్షణా డిప్యూటి కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్ రవికుమార్, డిటి ఇమామ్ బాషా, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపుపై తక్కెళ్ళపల్లి రవీందర్ రావు తీవ్ర ఆగ్రహం

వరంగల్ జిల్లా నర్సంపేట, వుదయం ప్రతినిధి ఆగస్టు 18

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, నర్సంపేటలో తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నర్సంపేట డివిజన్ కోఆర్డినేటర్, ఖానాపురం మాజీ ఎంపీపీ, మాజీ ఖానాపురం సొసైటీ చైర్మన్ తక్కలపల్లి రవీందర్ రావు అన్నారు. ఒకే జిల్లా పరిధిలో 200 పడకల మెడికల్ కాలేజ్, ఆసుపత్రి సాధన కోసం అప్పటి ముఖ్యమంత్రితో పోరాడి సాధించిన ప్రజానేత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ఆయన సొంత స్థలంలో గౌరవంగా ప్రతిష్టించడమే నేరమా అని ఆయన ప్రశ్నించారు. అర్ధ రాత్రి సమయంలో భారీగా పోలీసు బలగాలను మోహరించి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఇళ్ల నుంచి తీసుకెళ్లి ఎక్కడ ఉంచారో సమాచారం ఇవ్వకుండా విగ్రహాన్ని తొలగించడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని విమర్శించారు. ఇది అధికార దుర్వినియోగానికి నిదర్శనమని ఆరోపించారు.

స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించకుండా కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని రవీందర్ రావు విమర్శించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియలకు తరలివచ్చిన భారీ జనసందోహాన్ని చూసి అధికార పక్షంలో భయం ఏర్పడిందని ఆయన ఆరోపించారు. విగ్రహాన్ని తొలగించిన ప్రాంతంలోనే వెంటనే పునఃప్రతిష్ఠించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు, పెద్ది సుదర్శన్ రెడ్డి అభిమానులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. విగ్రహాన్ని తొలగించగలరేమో కానీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలను, ప్రజల గుండెల్లో ఆయనకు ఉన్న స్థానాన్ని ఎవరూ తొలగించలేరని తక్కలపల్లి రవీందర్ రావు అన్నారు. జై తెలంగాణ. జై సుదర్శన్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు.

గోల్కొండ కోటను గెలిసిన వీరుడు బహుజన ప్రతీక సర్వాయి పాపన్న గౌడ్

- తెలంగాణ గౌడ సంఘం ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్
- పర్వతగిరి పిఎసిఎస్ చైర్మన్ ఎం.మనోజ్ కుమార్ గౌడ్

పర్వతగిరి ,ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి పురస్కరించుకొని గౌడ సంఘం పర్వతగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్దార్ పాపారాయుడు పాపన్న గౌడ్ ఫోటోకు పూలమాలవేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా తెలంగాణ గౌడ సంఘం ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్ ,పర్వతగిరి పిఎసిఎస్ చైర్మన్ ఎం.మనోజ్ కుమార్ గౌడ్ పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్.. మాట్లాడుతూ 17వ శతాబ్దంలోనే నిజాంలకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన బహుజన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షులు రంగు జనార్దన్ గౌడ్, బీ ఆర్ ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమారస్వామిగౌడ్ పర్వతగిరి గౌడ సొసైటీ అధ్యక్షులు పుల్లూరు సారయ్య గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు గౌడ్, గౌడ పెద్దలు చింతల శ్రీనివాస్ గౌడ్, పూజారి రామలింగం గౌడ్, బూర శ్యామ్ గౌడ్, బాల్య వెంకటరాజు గౌడ్, ఊరుకొండ కుమార్ స్వామి గౌడ్, రంగు వెంకన్న గౌడ్, రెడ్లవాడ మాజీ గ్రామ సర్పంచ్ రావుల ప్రసాద్ గౌడ్, దొనికన రాజు గౌడు, దొమ్మటి రవి గౌడ్, ధోమ్మటి రాజు గౌడ్, కత్తి ఉప్పలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ ల ఐక్యతే లక్ష్యంగా పని చేయాలి

పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి ఆగస్టు 18(వుదయం ప్రతినిధి):

మండలం మైలారం గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సంఘం (మత్స్య పారిశ్రామిక సహకార సంఘం) కమిటీ సభ్యుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది.నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన బాధ అశోక్, ఉప సర్పంచ్ గా గొడుగు నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా బోయిని రంజిత్ లను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గారు శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం మిగతా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, సంఘ అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గబ్బేట యాకయ్య, గబ్బేట కొమురయ్య, బొమ్మినేని సురేందర్ రెడ్డి, చిర్ర బిక్షపతి, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, పార్టీ ముఖ్య నాయకులు బోయిని కొమురయ్య, పోతర్ల సమ్మయ్య, బాధ సుధాకర్, బాధ రవి, బోయిని దేవేందర్, కోలా లక్ష్మణ్, ఈర్ల తీర్మాల్, బాధ ప్రభాకర్, బాధ బిక్షపతి, కోలా పున్నం తదితరులు పాల్గొన్నారు.

బేడ బుడగ జంగం జన సంఘం జిల్లా అధ్యక్షుడిగా సిరిగిరి జంపయ్య ఏకగ్రీవ ఎన్నిక

వరంగల్ టౌన్, ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి) :

బేడ బుడగ జంగం జన సంఘం వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా సిరిగిరి జంపయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ బాలాజీ నగర్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు సిరిపాటి వేణు నూతన కమిటీని ప్రకటించి, జంపయ్యకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిరిపాటి వేణు మాట్లాడుతూ.. ఎస్సీ జాబితాలోని బేడ బుడగ జంగాలకు రావాల్సిన విద్యా, ఉద్యోగ హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో హక్కుల సాధన కోసం ఉధృత ఉద్యమాలు చేస్తామని తెలిపారు. నూతన అధ్యక్షుడు సిరిగిరి జంపయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లావ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించి, కుల బాంధవులను ఒక్కతాటిపైకి తెచ్చి సంఘ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. నూతన కమిటీ అధ్యక్షులు సిరిగిరి జంపయ్య, ఉపాధ్యక్షుడు తూర్పాటి రవి, ప్రధాన కార్యదర్శి పస్తం శంకర్, కోశాధికారి వారణాసి పెద్ద లక్ష్మి, ఉప ప్రధాన కార్యదర్శి గంధం పరమేష్, కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య, ఉపాధ్యక్షుడు రాజు పలేందర్, ప్రధాన కార్యదర్శి పత్తి బసవ శివ, ఇతర నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ తొలగింపుపై రాస్తారోకో

కొత్తగూడ ఆగస్టు 18(వుదయం ప్రతినిధి) :

తెలంగాణ ఉద్యమకారులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడాన్ని నిరసిస్తూ కొత్తగూడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో కొద్దిసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ, సీనియర్ నాయకులు ఈసం స్వామి, పశువుల గట్టయ్య, కాసర్ల సాంబయ్య, పోగులపల్లి మాజీ సర్పంచ్ వీరన్న, సోషల్ మీడియా ఇన్‌చార్జి బండి రంజిత్, మాజీ ఎంపీటీసీ మోకాళ్ల వెంకటేష్, దుర్గాం సర్పంచ్ పరమేష్, ఆవుల రమేష్, పల్లె శివ, నక్క సాంబయ్య, బొల్ల అనిల్, ఆగబోయిన రాజయ్య, పెళ్లి సదయ్య, పాస్తం ఎల్లయ్య, మాదాసి అశోక్, బానోత్ శంకర్, రమేష్, కాసాని అయిలన్న తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం, ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి):

నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అర్ధరాత్రి పూట భారీ పోలీస్ బందోబస్తు మధ్య విగ్రహాన్ని తొలగించడానికి నిరసనగా మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా భారీగా తరలివచ్చి జాతీయ రహదారులపై రాస్తారోకో నిరసన ఆందోళనల మధ్య దిష్టిబొమ్మలను దగ్ధంలో పార్టీ శ్రేణులకు పోలీసులకు తోపులాటల మధ్యలో ప్రభుత్వ దిష్టిబొమ్మలను పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు. పలుచోట్ల ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై రాస్తారోకో నిరసన ఆందోళనతో ట్రాఫిక్ కు అంతరాయం కలగడంతో స్థానిక ఎస్ఐ రామ్మోహన్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తుతో రాస్తారోకో నిరసన ఆందోళన చేస్తున్న పార్టీ శ్రేణులకు నచ్చజెప్పి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిని పై పార్టీ శ్రేణులను వాహనాలను ప్రజలను క్లియర్ చేశార ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కోరె సుధాకర్, రామసహాయం ఉపేందర్ రెడ్డి, ఆబోతు అశోక్ యాదవ్, ఎస్ కే యాకూబ్ పాష, మచ్చిక అశోక్, జాటోత్ సోదర్ లాల్, జాటోత్ బాలునాయక్, ముచ్చా యాదగిరిరావు, లావుడియా రమేష్, గుగులోతు సుమన్, తేజవత్ బాలునాయక్, ఓర్సు రవి, బత్తిని నరసయ్య, కత్తల వెంకటేశ్వర్ రావు, పెరమండ్ల సత్యం, చంచుల కృష్ణతో పాటు పలువురు పార్టీ శ్రేణులు మాట్లాడుతూ తక్షణమే తొలగించిన దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది విగ్రహాన్ని తొలగించిన చోటే ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాకతీయ కళాతోరణానికి ఫ్లెక్సీల ముసుగు

అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన బాల్న జగన్

నర్సంపేట వుదయం ప్రతినిధి ఆగస్టు 18

నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు సిటీ సెంటర్‌లో కాకతీయుల కళా వైభవానికి ప్రతీకగా నిలిచే కాకతీయ కళాతోరణం కనపడకుండా రాజకీయ నాయకులు ఫ్లెక్సీలు కట్టడం శోచనీయమని వరంగల్ జిల్లా బీజేపీ ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తోరణం ప్రాధాన్యతను దెబ్బతీస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని, దీనికి ఎవరు అనుమతి ఇచ్చారో సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. చారిత్రక వారసత్వ సంపదను రాజకీయ ప్రచారాలకు ధ్వజంగా మార్చడం సరికాదని విమర్శించారు. వెంటనే స్పందించి కళాతోరణంపై ఉన్న రాజకీయ ఫ్లెక్సీలను తొలగించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు, పురపాలక వర్గాన్ని ఆయన డిమాండ్ చేశారు.

పాట ప్రజల హక్కుల పరిరక్షణకు గొంతుక కావాలి

టీయుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ

హైదరాబాద్:ఆగస్టు18

పాట కేవలం వినోదం కోసం మాత్రమే కాదని, అది సమాజాన్ని మేల్కొలపాలని, ప్రజల హక్కుల పరిరక్షణకు గొంతుక కావాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయుడబ్ల్యూజె) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అన్నారు. "విశ్వజన కళామండలి" సాంస్కృతిక సంస్థకు యాభై యేండ్లు నిండిన సందర్భంలో, సెప్టెంబర్ లో జరిగే స్వర్ణోత్సవాల పోస్టర్ ను, ఇవ్వాళ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొని విరాహత్ అలీ ప్రసంగించారు.

యాభై యేండ్ల క్రితం మాస్టార్జీ నెలకొల్పిన దళిత కళా మండలి, నేడు విశ్వజన కళామండలిగా రూపాంతరం చెంది, దేశవ్యాప్తంగా విస్తరించడం హర్షనీయమన్నారు. మాస్టార్జీతో, ఈ సంస్థతో తనకు ముప్పై యేండ్ల బంధం ఉందని ఆయన తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాల కష్టాలు, అవమానాలు, వివక్ష గురించి మాట్లాడటానికి అనేక ఆంక్షలు ఉన్న రోజుల్లో, మాస్టార్జీ పాటను ప్రజల గొంతుకగా మార్చి, పల్లె పల్లెనా సాంస్కృతిక ఉద్యమం చేసారని విరాహత్ అలీ గుర్తు చేసారు. విశ్వజన కళామండలి కేవలం ఒక కళా సంస్థ మాత్రమే కాదని, అది దళితుల ఆత్మగౌరవానికి వేదికగా, సామాజిక న్యాయానికి గొంతుకగా, అంబేడ్కర్ ఆలోచనలకు ప్రచార వేదికగా, అణగారిన ప్రజల చైతన్యానికి ఒక సాంస్కృతిక ఉద్యమంగా తన కార్యకలాపాలను కొనసాగించిందని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో విశ్వజన కళామండలి వ్యవస్థాపకులు మాస్టార్జి, స్వర్ణోత్సవాల కమిటీ చైర్మన్ జే.బి.రాజు, విశ్వజన కళామండలి గౌరవ సలహాదారులు తలకొక్కుల రాజు, బీసీ ఉద్యమ నాయకులు నారగోని వెంకటయ్య, దళిత ఉద్యమ నాయకులు నల్ల సూర్యప్రకాష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు కు గవర్నర్ కు ఆహ్వానం

హైదరాబాద్, ఆగస్టు, 18:

హైదరాబాదులో రెండు రోజులు పాటు జరిగే ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభిస్తారు. మంగళవారం నాడు లోక భవన్లో గవర్నర్ శివప్రతాప్ శుక్ల గారిని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల నేతృత్వంలో ప్రతినిధి బృందం కలిసింది. జాతీయ స్థాయిలో జరిగే ఈ కాంక్లేవ్ ప్రారంభ ఆహ్వాన విందుకు హాజరవుతానని గవర్నర్ తన అంగీకారం తెలిపారు. జాతీయస్థాయిలో మీడియా పోకడలు ఎదుర్కొంటున్న సవాళ్లు, జర్నలిస్టుల పనితీరుపై గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సందేశం ఇస్తారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఏ. రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధిల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, కార్యవర్గ సభ్యులు ఎన్ .శ్రీనివాస్ రెడ్డి తదితరులు గవర్నర్ గారిని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఇదే సందర్భంగా గవర్నర్కు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డైరీని పాలక మండలి అందజేసింది. గవర్నర్కు పూల మొక్కను అందజేసి సత్కరించారు. ఈనెల 21 తేదీన తాజ్ కృష్ణ హోటల్లో జరిగే ఈ సదస్సు ప్రారంభ ఆహ్వాన విందు కార్యక్రమానికి గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. దేశం నలుమూలల నుంచి సీనియర్ జర్నలిస్టులు ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రెండు రోజుల సదస్సుకు హాజరవుతారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

మహాదేవపూర్: ఆగస్టు 18(వుదయం ప్రతినిధి)

మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గెరిల్లా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు నగునూరి స్వామి గౌడ్, కులపెద్ద గట్టు రమేష్ గౌడ్, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . కార్యక్రమంలో మండల నాయకులు నగునూరి నగేష్ గౌడ్, నగునూరి కిష్టయ్య గౌడ్, నగునూరి మొండయ్య గౌడ్, గౌడ సంఘం సభ్యులు నగునూరి బాపు గౌడ్, వేముల పున్నం గౌడ్, మోదం సంపత్ గౌడ్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, మేడగోని కిషోర్ గౌడ్, నగునూరి లింగయ్య గౌడ్, నగునూరి శ్రీనివాస్ గౌడ్, నగునూరి సదయ్య గౌడ్, నగునూరి రామకృష్ణ గౌడ్, తాదూరి వెంకట్ గౌడ్, రాజయ్య గౌడ్, కుల సంఘాల నాయకులు, మాజీ ఉప సర్పంచ్ దూనే సమ్మయ్య, ఆదివాసి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మడే కుమార్, కొమ్మయ్య, పోచయ్య, నాగరాజు, గంగపుత్ర నాయకులు ఎర్ర పోచయ్య, మహేష్,సంపత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను బందు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికి అక్కడ ఎండగడదాం

వర్ధన్నపేట , ఆగష్టు 18 (వుదయం ప్రతినిధి):

టిఆర్ఎస్ వర్కింగ్ పార్టీ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు, వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు రమేష్ ఆదేశాల మేరకు ఈరోజు వర్ధన్నపేట మండలంలో తహసిల్దార్ ఆఫీస్ వద్ద నిరసన తెలిపి స్థానిక తహసీల్దార్ కి వర్ధన్నపేట బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు.. ఈ సందర్భంగా మండల,పట్టణ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి , గోధుమల మధుసూదన్ మాట్లాడుతూ.. ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకము ద్వారా ఎంతోమంది పేద కుటుంబాలకు లబ్ది జరిగిందని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ ఎండగడదామని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమార స్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్,మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,మున్సిపల్ కౌన్సిలర్లు గుజ వీరన్న,భానోతు నవీన్,తిరుపతి సురేష్,సింగర బోయిన రాజశేఖర్,తుమ్మల శ్రీధర్,మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి,దుగ్యల మాధవరావు,ఎండీ రహీం,వైస్ ఎంపీపీ నూనె బిక్షపతి,మాజీ సర్పంచ్ వేణు, పూజారి రఘు, రామన్న,గోర,సురేందర్,బొడ్డుపెల్లి. శ్రీకాంత్,మధుసూదన్,బుచ్చిరెడ్డి, మహేందర్,మాలోత్తు వెంకన్న,చందర్ రావు పాల్గొన్నారు.

మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

భూపాలపల్లి:ఆగస్టు 18(వుదయం విలేకల)

భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్‌లో నమోదైన మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడు ఎలగొండ నవీన్ పై నేరం రుజువు కావడంతో, భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జే. జీవన్ కుమార్ మంగళవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తోపాటు 1000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,ఒక ప్రకటనలో పేర్కొన్నారు 2021 సంవత్సరంలో భూపాలపల్లి జిల్లా మల్లూర్‌రావు మండలానికి చెందిన మైనర్ బాలిక హనుమకొండలో ఇంటర్ చదువుతున్న సమయంలో, ములుగు జిల్లా మల్లూరు శివారు మొట్లగూడెం గ్రామానికి చెందిన ఎలగొండ నవీన్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం ఏర్పరుచుకున్నాడు. ప్రేమిస్తున్నానని నమ్మించి, 03-04-2021న పెళ్లి చేసుకుందాం అంటూ ఇంటి నుంచి పిలిపించాడు. బాధితురాలు కాటారం మండలం బస్వాపూర్ చేరుకోగా, నిందితుడు ఆమెను ములుగు జిల్లా పస్రా మీదుగా బర్లగూడెంలోని తన స్నేహితుడి ఇంటికి తీసుకెళ్లి మూడు రోజుల పాటు నిర్బంధించి పలుమార్లు బలవంతంగా లైంగిక దాడి చేశాడు. అనంతరం తన స్వగ్రామమైన మొట్లగూడెంకు తీసుకెళ్లి మరో రెండు రోజుల పాటు అదే విధంగా దాడికి పాల్పడ్డాడు.తన కుమార్తె కనిపించకపోవడంతో బాధితురాలి తండ్రి కాటారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, బాధితురాలు ఇంటికి చేరి జరిగిన విషయాన్ని వెల్లడించింది. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు అప్పటి కాటారం ఎస్,హెచ్, ఓ, సాంబమూర్తి కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి కాటారం డీఎస్పీ బోనాల కిషన్ నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి, పటిష్టమైన సాక్ష్యాధారాలతో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో లైజన్ ఆఫీసర్ జీ. వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు డ్యూటీ ఆఫీసర్ రమేష్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు. విష్ణువర్ధన్ రావు మరియు వెంకట్రామ్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు.సమర్పించిన సాక్ష్యాధారాల ఆధారంగా కోర్టు నిందితుడిపై నేరం రుజువైందని నిర్ధారించి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష మరియు 1000 జరిమానా విధించిందనట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా పని చేసిన ప్రస్తుత కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐ నాగార్జునరావు, ఎస్ ఐ. శ్రీనివాస్, కోర్టు మానిటరింగ్ ఆఫీసర్ పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ రాజు, లైజన్ ఆఫీసర్ వెంకన్న, కోర్టు డ్యూటీ ఆఫీసర్. రమేష్ తో పాటు అప్పటి దర్యాప్తు అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఉద్యమనేత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపు.. నేడు నర్సంపేట బందుకు పిలుపు

**మాజీ మంత్రి ఎర్రబెల్లి

అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యం ఉండదు
మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ
పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ,వూదయం ప్రతినిధి, ఆగస్టు 18: ఆసిఫాబాద్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు మాత్రమే అందేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఆబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ, మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను సిర్పూర్, కాగజ్‌నగర్ నియోజకవర్గాలకు సమానంగా కేటాయించినట్లు తెలిపారు. అర్హులైన నిరుపేదలకు, ముఖ్యంగా గుడిసెల్లో నివసిస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ ప్రమేయానికి తావులేకుండా పూర్తిగా పారదర్శకంగా ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేశారు.

అనర్హులకు ఇళ్లు మంజూరైతే సమాచారం ఇవ్వాలిఇందిరమ్మ ఇళ్ల పథకంలో అనర్హులకు ఇళ్లు మంజూరైనట్లు గుర్తిస్తే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.

మైనారిటీ మహిళలకు అండగా ప్రభుత్వం

మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వయం ఉపాధి పొందేలా కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. మైనారిటీ సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.పర్యాటక రంగానికి రూ. 10 కోట్ల చొప్పున

సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి నియోజకవర్గానికి రూ. 10 కోట్ల చొప్పున నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని జూపల్లి కృష్ణారావు తెలిపారు.

రైతులకు వట్టివాగు నీరు

లోటు వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వట్టివాగు ప్రాజెక్టు నుంచి సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్దే అనిల్, మున్సిపల్ చైర్మన్లు ఆకాష్, షాహిన్ సుల్తానా, మార్కెట్ కమిటీ చైర్మన్లు మంగ, దేవయ్య, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆర్డీవో లోకేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి.అహ్మద్, సంబంధిత శాఖల అధికారులు, కౌన్సిలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మట్కా నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్ట్

మొబైల్ ఫోన్లు, నగదు స్వాధీనం.

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి) కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోలకొండవాడలో మంగళవారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఆన్‌లైన్ మట్కా నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందిందని ఎస్సై సర్దార్ పాషా అన్నారు. విశ్వాసనీయ సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని అనుమానాస్పదంగా ఉన్న మెరుగు అంజన్న అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందని, విచారణలో తన ఇంస్టాగ్రామ్ ఐడి మరియు ఫేస్బుక్ ఐడి ద్వారా ఆన్‌లైన్ మట్కా నంబర్లు ప్రచారం చేస్తూ, అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వెల్లడించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో పోలీసులు అతని వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, రూ. 2,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు ఖాతాలోని రూ. 4,000ను కూడా సీజ్ చేసి, నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

బావిలో పడి యువకుడు మృతి.

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం ఎల్కపల్లి గ్రామానికి చెందిన కొట్రంగి నారాయణ (26) అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందినట్లు ఎస్సై సర్దార్ పాషా తెలిపారు. నారాయణకు 2020లో మతిస్థిమితం కోల్పోవడంతో అప్పటి నుంచి కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నాడు. ఎక్కువ మంది కనిపిస్తే భయపడుతూ ఇంటికే పరిమితమయ్యేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో 17-08-2026 సాయంత్రం సుమారు 7:15 గంటలకు నారాయణ తన తల్లితో బహిర్భూమికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. కొంతసేపటికి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికారు. ఎల్కపల్లి గ్రామ శివారులోని తమ వ్యవసాయ భూమిలో ఉన్న బావి వద్ద చిన్న టార్చిలైట్ కనిపించడంతో కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చింది. బావిలో నీటిని మోటార్ ద్వారా బయటకు తీస్తుండగా, ఫుట్‌బాల్ పైపును లాగడంతో నారాయణ మృతదేహం నీటిపైకి తేలింది. బహిర్భూమికి వెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెంది ఉండవచ్చని తండ్రి తిరుపతి తెలిపారు. తన కుమారుడి మృతిపై ఎవరిపైనా ఎలాంటి అనుమానం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టి దర్యాప్తు చేస్తున్నారు.

మానవ సంబంధాలు మంటగలుస్తున్నాయి ఆస్తుల కోసమే హత్యలు

డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 18, (వుదయం ప్రతినిధి): సమాజంలో మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయని, ఆస్తుల కోసం సొంత వాళ్లే హత్యలు చేస్తున్నారని డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

అప్పు కోసం బొలెరోతో ఢీకొట్టి హత్య

తెలకపల్లి మండలం రాకొండ గ్రామానికి చెందిన నాగి బంగారమ్మ (43) భర్తతో విడిపోయి కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. తాడూరు గ్రామానికి చెందిన ఎన్నుపోతుల భీమయ్యతో ఆమెకు పరిచయం ఉంది. కొన్నేళ్ల క్రితం భీమయ్య బంగారమ్మ వద్ద అప్పుగా డబ్బు తీసుకున్నాడు. తిరిగి ఇవ్వాలని ఆమె పలుమార్లు అడిగింది. డబ్బు ఇవ్వకుండా ఉండేందుకు ఆగస్టు 15న డబ్బులు ఇస్తానని చెప్పి పొలం వద్దకు పిలిపించాడు. అక్కడ తన బొలెరో వాహనం యూ 31 యూ 4888తో ఢీకొట్టి పై నుంచి నడిపి హత్య చేశాడు. మృతురాలి కుమారుడి ఫిర్యాదుతో తాడూరు ఎస్సై రాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించాడు.

ఆస్తి కోసం యారాలిని కత్తితో గొంతు కోసి హత్య

బిజినపల్లి మండలం బొర్సుగడ్డ తండా, ఇప్పల తాండకు చెందిన కేతావత్ చిట్టెమ్మ (43) కూలీ చేసుకుంటూ జీవిస్తోంది. ఈనెల 15న రాత్రి 9 గంటలకు చిట్టెమ్మ ఇంట్లో ఒంటరిగా ఉండటం గమనించిన ఆమె యారాలు కరావత్ హీరమ్మ ఇంటికి వెళ్లింది. ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. మత్తులోకి జారుకున్న చిట్టెమ్మను కత్తితో గొంతు కోసి హత్య చేసి, వెండి కడియాలు, గొలుసులు తీసుకుని పరారైంది. బిజినపల్లి ఎస్సై శంషుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితురాలు హీరమ్మనే హత్య చేసినట్లు ఒప్పుకుంది. ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఈ మీడియా సమావేశంలో సిఐ అశోక్ రెడ్డి, తాడూరు ఎస్సై రాములు, బిజినపల్లి ఎస్సై శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

టెక్నాలజీతో పోలీసింగ్ మరింత పటిష్ఠం

-- డిజిటల్ పోలీసింగ్‌లో ఆధునిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించాలి.
--కేసుల దర్యాప్తులో వేగం, పారదర్శకత పెంచాలి.
-- ఎస్పీ మహేష్ బి.గితే.

రాజన్న సిరిసిల్ల ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి) : డిజిటల్ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అధికారులను ఆదేశించారు, జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు సీసీటీఎన్ఎస్ వినియోగం, సైబర్ నేరాల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో ప్రామాణిక కార్యాచరణ విధానాల (ఎస్ఓపీ)పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా కేసుల దర్యాప్తును వేగవంతంగా, నాణ్యతతో చేపట్టేందుకు అవసరమైన సాంకేతిక విధానాలు, ప్రామాణిక కార్యాచరణ పద్ధతులపై అధికారులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీసీటీఎన్ఎస్‌లో అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో కేసులు, నేర సమాచారం, ఇతర వివరాల డేటా నమోదును సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు దర్యాప్తులో పారదర్శకత, వేగం పెంచేందుకు సీసీటీఎన్ఎస్ కీలకంగా పనిచేస్తుందని తెలిపారు, నేరాల నియంత్రణ, నేరస్థుల కదలికలపై పర్యవేక్షణ, కేసుల దర్యాప్తు పురోగతిని సమర్థంగా పర్యవేక్షించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాల దర్యాప్తులో ఎస్ఓపీని తప్పనిసరిగా పాటిస్తూ సీసీటీఎన్ఎస్, ఎన్సీఆర్పీ, సమన్వయ్, సహయోగ్ వంటి జాతీయ స్థాయి పోర్టళ్లను సమర్థంగా వినియోగించాలని తెలిపారు. పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ మోసాల వల్ల గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని సూచించారు. పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, కోర్టుల్లో సకాలంలో చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు,నిందితులకు శిక్షలు పడేలా పటిష్ఠ ఆధారాలతో కేసుల దర్యాప్తు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీ హత్యపై మోదీ, మోహన్ భగవత్ క్షమాపణ చెప్పాలి

ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిన అంశంపై ప్రజలకు సమాధానం ఇవ్వాలి
ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ సచిన్ సావంత్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 18, (వుదయం బ్యూరో): మహాత్మా గాంధీ హత్యకు సంబంధించిన చారిత్రక వాస్తవాలపై ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ దేశ ప్రజలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ సచిన్ సావంత్ డిమాండ్ చేశారు. గాంధీ హత్యకు నాథూరామ్ గాడ్సే, ఆయన సోదరుడు గోపాల్ గాడ్సే తదితరులు పాల్పడ్డారని, ఆ ఘటన అనంతరం అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆర్ఎస్ఎస్‌పై నిషేధం విధించారని ఆయన గుర్తు చేశారు.

మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సచిన్ సావంత్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడిన సచిన్ సావంత్, సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను బీజేపీ తమ పార్టీ నాయకుడిగా చెప్పుకోవడం సరికాదన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత అని, దేశ సమైక్యత కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందని పేర్కొన్నారు. గాంధీ హత్యకు సంబంధించిన వాస్తవాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావిస్తే ఆయనపై పరువు నష్టం దావా వేయడం బీజేపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.

బీజేపీ అసత్య ప్రచారా లతో, చరిత్రను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిన అంశంపై అసలు వాస్తవాలను దేశ ప్రజల ముందు ఉంచాలని, ఈ విషయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశానికి దిశానిర్దేశం చేసేది కాంగ్రెస్ పార్టీయేనని, లౌకికవాదం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీని గడ్డు స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి జిల్లాలో ప్రతి నెల రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ సమావేశాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు తమ తమ జిల్లాల పరిస్థితులపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ఆ నివేదికలను పీసీకి పంపాలని సూచించారు. ప్రజా సమస్యలపై పోరాడుతూనే పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర, గద్వాల జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి, కేతూరి వెంకటేష్, హబీబ్ మల్లయ్యతో పాటు రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న ఎంపీడీవోకు ఘన సన్మానం

జన్నారం,ఆగస్ట్ 18(వుదయం విలేఖరి) జన్నారం ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ ను ఆ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్వాతంత్ర దినోత్సవం రోజున ఎంపీడీఓ మండల ఉత్తమ ఎంపీఓ గా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఎంపీడీవోను అధికారులు, కార్యాలయ సిబ్బంది వేరువేరుగా శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధిలో ఎంపీడీఓ సేవలను కొనియాడారు. మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవీందర్,సూపరింటెండెంట్ రాం నాగభూషణ్ రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది, అన్ని పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు

హనుమకొండ, ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి) : బాలసముద్రంలోని ఏకశిల పార్క్ ప్రాంగణంలో శ్రీ కౌండిన్య గౌడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుజన రక్షకుడు, వీరయోధుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దేశిని సిద్ధార్థ గౌడ్, మోడెం ఉమేష్ గౌడ్ మాట్లాడుతూ... బహుజన రాజ్యాధికారం కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన బాటలోనే నడుస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య గౌడ్స్ అసోసియేషన్ కార్యదర్శి బయ్యగాని కుమారస్వామి గౌడ్, నాయకులు విజయ్ గౌడ్, మూల ప్రసాద్ గౌడ్, సతీష్ గౌడ్, కొండం సత్యనారాయణ గౌడ్, పొగాకుల నగేష్ గౌడ్, బండి మల్లేశం గౌడ్, బండి ఐలయ్య గౌడ్, వాకర్స్ మిత్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ..

చట్టాల అమలులో రాజీ పడొద్దు
రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా పెట్టండి
పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

పెద్దపల్లి (గోదావరిఖని) ఆగస్టు 18(వుదయం ప్రతినిధి) ప్రజలకు ఎలాంటి హాని కలుగకుండా చూసుకుంటూ... శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా స్పష్టం చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఏసీపీ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఏసీపీ కార్యాలయంలోని వివిధ రికార్డులను సీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో దర్యాప్తులో ఉన్న కేసులు,వాటి పురోగతినీ తెలుసుకున్నారు. నిందితుల అరెస్టులు,ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసుల స్థితిగతులు,పెండింగ్ కేసులపై డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.కేసుల దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను ఏసీపీ రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడంతో పాటు, ప్రతి కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి,వారి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని సీపీ సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సివిల్, భూ వివాదాల్లో పోలీసులు అనవసరంగా జోక్యం చేసుకోకుండా... చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా మాత్రమే వ్యవహరించాలని సీపీ స్పష్టం చేశారు. తనిఖీ అనంతరం పోలీసు అధికారులతో కలిసి ఏసీపీ కార్యాలయ ఆవరణలో సీపీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్,సబ్ డివిజన్‌కు చెందిన సీఐలు,ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పర్వతగిరి పీహెచ్ సీ ఆధ్వర్యంలో వడ్లకొండ లో వైద్య శిబిరం

పల్లె దవాఖాన డాక్టర్. రామ

పర్వతగిరి , ఆగష్టు 18 (వుదయం ప్రతినిధి):పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వడ్లకొండలో వైద్య శిబిరంలో

గ్రామ ప్రజలకు 67 మంది వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందచేసారు.

అదేవిధంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, శుభ్రమైన ఆహారం మరియు నీటిని తీసుకోవడం, అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి ఆరోగ్య అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

ఈ శిబిరాలలో గ్రామ సర్పంచ్ డెక్క సునీత - కుమారస్వామి , ఉప సర్పంచ్ బాల్లే రాజు గ్రామ కార్యదర్శి వాణి స్థానిక పల్లె దవాఖాన , డాక్టర్ .కే .రమ,
,ఏఎన్ఎం సామ్రాజ్యం , సుమలత , ఆశ వర్కర్స్ వి. లక్ష్మి , స్వప్న,ప్రజలు పాల్గొన్నారు.

గట్టు జడ్పీ హెచ్ఎస్ భవనం వివాదంలో అసలు సూత్రధారులెవరు?

'కూల్చివేత నా ఇష్టంతో కాదు.. అధికారుల కనుసన్నల్లోనే!'
'సంచలన ఆరోపణలు కాదు..

గట్టు ఆగస్టు 18 (వుదయం బ్యూరో)

గట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత భవనం కూల్చివేత, కొత్త నిర్మాణంలో నెలకొన్న తీవ్ర జాప్యంపై సాగుతున్న బాధ్యతారాహిత్య రాజకీయంపై సంబంధిత కాంట్రాక్టర్ విరుచుకుపడ్డారు. పన్నుల డబ్బులతో ముడిపడి ఉన్న పాఠశాల భవనం వ్యవహారంలో తనను మాత్రమే లక్ష్యంగా చేసుకుని మిడి మిడి జ్ఞానం తో ఆరోపణలు చేయడం తగదని హితవు చేసారు. 'మన ఊరు-మన బడి' పథకంలో కాంట్రాక్టర్ కేవలం ఒక నిర్వహణాధికారి మాత్రమేనని, అధికారుల సంతకాలు, అధికారిక ఉత్తర్వులు లేకుండా ఏ ఒక్క ఇటుకను కూడా తొలగించే సాహసం ఎవరూ చేయలేరని తేల్చి చెప్పారు. ఏ ప్రాతిపదికన కాంట్రాక్టర్‌పై నేరం మోపుతారు? భవనాన్ని కూల్చాలని ఆదేశించింది ఎవరు? పనులను ఖరారు చేసి పని ఉత్తర్వులు ఇచ్చింది ఎవరు? అధికారుల అనుమతి, ఆదేశాలు లేకుండా క్షేత్రస్థాయిలో పని ఎలా జరుగుతుంది?

నిధులులేక ఆగిపోయిన భవనం గురించీ కాకుండ వార్డు సభ్యులుగా గ్రామ పంచాయతీ నుండి నీటి సరఫరా మరియు ప్రాథమిక సౌకర్యాలు కల్పించడం గురించి ఆలోచించాలని సూచించారు.

పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలి

అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ఆగస్టు 18(వుదయం ప్రతినిధి)

పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి మండల విద్యాశాఖ అధికారులతో విద్యాశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల భాగస్వామ్యం, పాఠశాలల పరిశుభ్రత, వివిధ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.విద్యార్థుల యూనిఫాంలు: జిల్లాలో విద్యార్థుల యూనిఫాంల కోసం 2,42,799 మీటర్ల వస్త్రం అందగా, అందులో 2,07,656.78 మీటర్ల వస్త్రానికి సంబంధించిన ప్రక్రియ పూర్తయిందని అధికారులు తెలిపారు. ఇంకా 35,142.22 మీటర్ల వస్త్రానికి సంబంధించిన ప్రక్రియ పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. పెండింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రాశస్త్య కార్యక్రమం జిల్లాలో మొత్తం 9,033 మంది ఉపాధ్యాయులు ఉండగా, ఇప్పటివరకు 4,443 మంది కార్యక్రమాన్ని వీక్షించినట్లు తెలిపారు. ఇంకా 4,590 మంది ఉపాధ్యాయులు వీక్షించాల్సి ఉన్నందున, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ హెచ్ వి ఆర్ రేటింగ్ స్వచ్ఛ ఏవం హరిత్ విద్యాలయ రేటింగ్ కింద జిల్లాలోని 1,194 పాఠశాలల్లో 589 పాఠశాలలు నమోదు కాగా, 388 పాఠశాలల్లో మూల్యాంకనం పూర్తయినట్లు వెల్లడించారు. మిగిలిన పాఠశాలల్లో ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పాఠశాలల పరిశుభ్రత: జిల్లాలో 809 పాఠశాలల్లో పరిశుభ్రతపై సమీక్ష నిర్వహించగా, 412 పాఠశాలల్లో శుభ్రత పనులు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన పాఠశాలల్లోనూ పరిశుభ్రత చర్యలను వేగవంతం చేసి, విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ఎఫ్ ఆర్ ఎస్ నమోదు జిల్లాలోని 65,777 మంది విద్యార్థుల్లో 65,193 మంది ఎఫ్ఆర్ ఎస్ లో నమోదు అయినట్లు తెలిపారు. ఇంకా 584 మంది విద్యార్థుల నమోదు పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. మిగిలిన విద్యార్థుల నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎకో క్లబ్‌లు జిల్లాలోని 1,194 పాఠశాలలకు సంబంధించి ఎకో క్లబ్‌ల వివరాలను సమీక్షించారు. 924 పాఠశాలల్లో ప్రక్రియ పూర్తికాగా, 270 పాఠశాలల్లో వివరాల అప్‌లోడ్ పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ వివరాలను వెంటనే అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలలకు సంబంధించిన అన్ని పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులకు సూచించారు.

యూరియా బస్తాపై రూ.33 రవాణా భారం!

- **దౌల్తాబాద్ పిఎసిఎస్ లో రైతుల నుంచి అదనపు వసూళ్లపై అనుమానాలు**
- **ఆరు బస్తాలకు రూ.198 ట్రాన్స్పోర్ట్ వసూలు రసీదులోనే నమోదు**
- **నిబంధనలు అనుమతిస్తున్నాయా? అధికారుల విచారణకు రైతుల డిమాండ్**

దౌల్తాబాద్ ఆగస్టు 18(వుదయం):

యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న రైతులపై అదనపు భారం పడుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి దౌల్తాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా కొనుగోలు చేసిన రైతు నుంచి ఒక్కో బస్తాకు రూ.33 చొప్పున రవాణా ఖర్చు పేరుతో అదనంగా వసూలు చేసినట్లు రసీదు ఆధారంగా తెలుస్తోంది. దీంతో యూరియా అసలు విక్రయ ధరతో పాటు రవాణా పేరుతో వసూలు చేస్తున్న ఈ మొత్తానికి అధికారిక అనుమతి ఉందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

రూ.33 వసూలుకు అధికారిక అనుమతి ఉందా?

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఎరువుల సరఫరా, పంపిణీ మార్గదర్శకాల ప్రకారం పిఎసిఎస్,డీసీఎంఎస్,పరస్పర సహకార సంఘాలు,వ్యవసాయ గ్రామీణ సేవా కేంద్రాలను ఎరువుల రిటైలర్లుగా పరిగణించి రైతులకు మాత్రమే ఎరువులు విక్రయించాలని పేర్కొంది. అయితే రైతుల నుంచి యూరియా బస్తాకు రూ.33 చొప్పున ప్రత్యేకంగా రవాణా రుసుము వసూలు చేసేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వు ఏదైనా ఉందా? అన్నది అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది. సంబంధిత ఉత్తర్వు ఉంటే దాని నంబర్, తేదీ, ఏ నిబంధన ప్రకారం రైతుల నుంచి ఈ మొత్తాన్ని వసూలు చేస్తున్నారో వెల్లడించాల్సిన అవసరం ఉంది.

అధికారుల విచారణకు డిమాండ్

ఒక్కో బస్తాపై రూ.33 చొప్పున వసూలు చేస్తే ఆరు బస్తాలకు రూ.198 అవుతుంది. పెద్ద మొత్తంలో యూరియా విక్రయాలు జరిగే సమయంలో ఇదే రీతిలో వసూళ్లు కొనసాగితే రైతులపై గణనీయమైన అదనపు భారం పడే అవకాశం ఉంది. అందువల్ల సంబంధిత పీఏసీఎస్ లో యూరియా కొనుగోలు చేసిన రైతుల నుంచి ఎంత మొత్తంలో రవాణా రుసుము వసూలు చేశారు? దానికి ప్రభుత్వ అనుమతి ఉందా? వసూలైన మొత్తం ఎక్కడ జమ చేస్తున్నారు? ఈ వ్యవహారంపై వ్యవసాయశాఖ, సహకారశాఖ అధికారులు తనిఖీ చేసి వాస్తవాలను వెల్లడించాలని రైతులు కోరుతున్నారు.

సార్వత్రిక పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

పది, ఇంటర్ ప్రవేశాలకు ఈ నెల 31తుది గడువు
గొట్టిపర్తి రామస్వామి, నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సార్వత్రిక విద్యాకేంద్రం సమన్వయ కర్త

నంగునూరు, ఆగస్టు 18 వుదయం

సార్వత్రిక పాఠశాలలో 202627 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ లో ఈనెల 31 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా అడ్మిషన్లు పొందుటకు అవకాశం ఉన్నదని నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు, సార్వత్రిక పాఠశాల అధ్యయన కేంద్రం సమన్వయకర్త గొట్టిపర్తి రామస్వామి గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వివిధ కారణాలతో చదువు మధ్యలో మానేసిన వారికి సార్వత్రిక పాఠశాల వరమని చెప్పారు. ఈ విద్యా విధానంలో చదివిన అభ్యాసకులు రెగ్యులర్ విద్యార్థులతో సమానంగా ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు.ఆసక్తి కలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు నంగునూరు ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

ఉపాధ్యాయుల మహా ధర్నాను జయప్రదం చేయండి

టీఎస్‌యుటీఎఫ్ పిలుపు

గజ్వేల్, ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి)

ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 21న యూఎస్పీసీ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు వి. సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్ల, బంగ్లా వెంకటాపూర్, మోడల్ స్కూల్, ప్రజ్ఞాపూర్, జాలిగామ, అహ్మదీపూర్ తదితర పాఠశాలల్లో చేపట్టిన సభ్యత్వ నమోదు ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ, బడ్జెట్‌లో విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామన్న హామీని ప్రభుత్వం విస్మరించి పాఠశాలలను ఎత్తివేసే కుట్ర చేస్తోందని మండిపడ్డారు.

ప్రాథమిక విద్యను దెబ్బతీసే జీవో 25ను వెంటనే సవరించి, ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు టీచర్లను నియమించాలని, నూతన పీఆర్సీ ని వేదికను తెప్పించి అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న 6 డి.ఏలను, రూ. 2,000 కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి 2003 డిఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, ప్రతి మండలానికి ఎంఈఓ, ప్రతి డివిజన్‌కు డిప్యూటీ ఈఓ పోస్టులు భర్తీ చేయాలన్నారు. మోడల్, ఎయిడెడ్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేస్తూ, కాంట్రాక్టు సిబ్బందికి టైమ్ స్కేల్ వర్తింపజేయాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని, విద్యా వ్యవస్థను కాపాడుకోవడానికి ఆగస్టు 21న నిర్వహించే జిల్లా మహా ధర్నాకు ఉపాధ్యాయులంతా తరలివచ్చి ఐక్య పోరాటంతో హక్కులను సాధించుకోవాలని టీఎస్‌యుటీఎఫ్ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, నాయకుడు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

బొమ్మరెడ్డిగూడెంలో ఫారం పాండ్ పనులను పరిశీలించిన ఎంపీడీవో

పుల్కల్ వుదయం

చౌటకూర్ మండల పరిధిలోని బొమ్మ రెడ్డి గూడెం గ్రామానికి మంగళవారం నాడు చౌటకూర్ మండల ఎంపీడీవో శంకర్, ఉపాధి హామీ ఎపిఓ రామ్మోహన్ గారితో కలిసి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న వి బి జి రాంజీ పంట కుంటల పనులను పరిశీలించారు, గ్రామంలోని డీఎన్టీ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ వర్షపు నీటిని నిలువ చేసుకోవడానికి భూగర్భ జలాల మట్టం పెరగడానికి పంటకుంటలు సహాయపడతాయని వర్షాభావ సమయాలలో పంటలకు కీలకనీటి సదుపాయం కల్పించుటకు ఈ పంట కుంటలు ఊట కుంటలు ఇంకుడు గుంతలు ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం కల్పించే ఇంకుడు గుంత,పంట కుంటలు, ఊట కుంటలు బోరుబావుల రీఛార్జ్ నిర్మాణలు ప్రతీ నిర్మించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీవో రామ్మోహన్ గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ ,ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మరి కృష్ణ, మాజీ సర్పంచ్ కుమ్మరి సాయిలు , పాఠశాల ఉపాధ్యాయులు సందీప్ నాగరాజు అంగన్వాడీ టీచర్ గీతా లు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి హరీశ్‌రావు రూ.10 వేల ఆర్థిక సాయం

నంగునూరు, ఆగస్టు 18 వుదయం

నంగునూరు మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అండగా నిలిచారు. నంగునూరు గ్రామానికి చెందిన బొజనకారి (మోచి) నాగరాజు (52) సోమవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, హరీశ్ రావుకు సమాచారం అందించారు. ఆయన ఆదేశాల మేరకు గ్రామ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం నాగరాజు కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, నాగరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా హరీశ్ రావు తరఫున మృతుని కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన హరీశ్ రావుకు, గ్రామ ప్రజాప్రతినిధులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మృతుని కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నంగునూరు సర్పంచ్ సనాధుల బాలపోచయ్య, మాజీ ఎంపీటీసీ చౌదుచర్ల జయపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, నల్లపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉల్లి మల్లయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కనకయ్య, కోల సతీశ్ గౌడ్, చింతల కిష్టయ్య, వార్డు సభ్యుడు ఆరె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి మతిస్థిమితం లేని యువకుడు మృతి

తాండూర్ ఆగస్టు 18 వుదయం ప్రతినిధి

తాండూరు మండలం గుంత బస్ పల్లి గ్రామ సమీపంలోని రైల్వే లైన్ వద్ద దారుణ ఘటన చోటుచేసుకుంది. రైలు కింద పడి ఓ యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంత బస్ పల్లి గ్రామానికి చెందిన లంబాడి నందు నాయక్ (22) కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం గ్రామ సమీపంలోని రైల్వే ట్రాక్ దాటుతుండగా, వేగంగా వచ్చిన రైలు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. యువకుడి మృతితో గుంత బస్ పల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఎంపీడీవో కు వినతి పత్రం.... జిల్లా సిఐటియు కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి....

వుదయం న్యూస్ శివ్వంపేట ఆగస్ట్ 18....

పంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు సిఐటియు జిల్లా కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయితీల్లో సుమారు 53,000 మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పంచాయతీ కార్మికులు సేవలందిస్తున్నారు. అటువంటి పారిశుద్ధ్య కార్మికులు ఏళ్ళ తరబడి పని చేసినా పనికి భద్రత, పర్మినెంట్, కనీస వేతనాలు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు. రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పంచాయితీ కార్మికులందరిని పర్మినేంట్ చేసి కనీస వేతనాలు అమలు చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినప్పటికీ అధికారం చేపట్టి రెండున్నర సం॥రాలు గడిచిన పంచాయతీ కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదు.

1) రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బందినీ పర్మినెంట్ చేయాలి.

2) పంచాయతీ సిబ్బందినందరిని 2వ పిఆర్సీ లో గుర్తించాలి. కనీస వేతనం రూ.26,000/లుగా నిర్ణయించాలి.

3) జీవో నెం.51 సవరణ, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి. కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటల్ కల్పించాలి.

4) ముఖ్యమంత్రి గారిచ్చిన హామి ప్రకారం గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లలో వేతనాలు జమ చేయాలి.

5) వయస్సు పైబడిన, అనారోగ్యం పాలైనా, మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలి.

6) ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లు నమోదు చేయాలి.

7) అక్రమంగా సిబ్బందిని తొలగిస్తున్న సర్పంచుల పైన ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా చట్టపరమైన చర్యలు చేపట్టాలి.

3) మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు కనీసం రూ.30,000/లు ఆర్థిక సహాయం అందించాలి.

9) పంచాయతీ కార్మికులందరికి ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలి. ఈ కార్యక్రమంలో వెంకటేష్. శివ శంకర్. స్వామి. బిక్షపతి. శ్రీనివాస్. శ్రీకాంత్. నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

జీవో 97ను వెంటనే రద్దు చేయాలి

పాలిటెక్నిక్ విద్యార్థుల రాస్తారోకో

వుదయం, సిద్దిపేట టౌన్

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు మంగళవారం అంబేద్కర్ సర్కిల్‌లో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఎన్నో ఆశలు, కలలతో పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న తమ భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 97 అమలుతో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించాల్సిన తమకు పరిశ్రమల్లో కూలీలుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ కోర్సు పూర్తి చేసిన అనంతరం ఎంట్రన్స్ పరీక్ష రాసి బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశం పొందే అవకాశం తమకు గతంలో ఉండేదని విద్యార్థులు తెలిపారు. అయితే శక్తి పథకం కారణంగా ఆ అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.ప్రభుత్వం తమపై చూపుతున్న వివక్షను తీవ్రంగా ఖండిస్తున్నామని, జీవో 97ను తక్షణమే రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉన్నత విద్యకు గతంలో ఉన్న అవకాశాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని విద్యార్థులు హెచ్చరించారు.

మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సమయపాలన పాటించాలి

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట, ఆగస్టు 18, (వుదయం ప్రతినిధి):

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి వైద్యుడు సమయపాలన పాటించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌లో వైద్యులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో వైద్యుల కొరత లేకుండా అవసరమైన మేరకు డాక్టర్లను కేటాయించామని తెలిపారు.కేటాయించిన డ్యూటీలలో వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓపీ రోగులతో పాటు అత్యవసర కేసులకు వెంటనే చికిత్స అందించాలని సూచించారు. వైద్యుల కొరతను తీర్చాలని మంత్రి దామోదర రాజనర్సింహను కోరగా, వెంటనే నూతన వైద్యులను కేటాయించారని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించి ఆసుపత్రిపై నమ్మకం పెంచాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు.

సిద్దిపేటలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

విగ్రహానికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి

సిద్దిపేట, 18 ఆగస్టు (వుదయం బ్యూరో)

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన గొప్ప పోరాటయోధుడని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి కొనియాడారు. మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని ఎన్సాన్ పల్లి వెళ్లే మార్గంలోని చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న గౌడ్ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. నాటి కాలంలోనే అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలనే ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఆయన పోరాడటం గొప్ప విషయమని పేర్కొన్నారు. విశ్వ కీర్తి పొందిన ఆయన మహోన్నత సేవలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఈ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సయ్యద్ రఫీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, గౌడ సంఘాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో మండలానికి తాగునీటి సమస్య పరిష్కారం

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ యాదవ్

యాలాల ఆగస్టు ఆగస్టు 18 వుదయం ప్రతినిధి: తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషితో యాలాల మండలానికి సమస్య పరిష్కారం అవుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మొన్న జరిగిన ప్రశాంతంగా ఉన్న తాండూర్‌లో మళ్లీ అల్లర్లు, భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలను ప్రజలు సహించరు అని స్పష్టం చేశారు.నిన్న జరిగిన అల్లరి, చిల్లర చేష్టలను తాండూర్ ప్రజలు గమనించారని, ఇకనైనా పద్ధతి మార్చుకుని ప్రజా సమస్యలపై మాట్లాడాలని, అభివృద్ధి కోసం పోరాడాలని సూచించారు.

చిల్లర రాజకీయాల మానుకోండి

చిల్లర రాజకీయాలు మానుకుని ప్రజా సమస్యలపై మాట్లాడండి..అభివృద్ధిపై పోరాడాలనిసూచించారు.తాండూర్ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు తీర్పు కూడా ప్రజలదే అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అధ్యక్షులు అనిల్ భీంశెట్టి, సీనియర్ నాయకులు అమృతప్ప, పవన్ కుమార్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శంకరప్ప, రాజు, మల్లయ్య, నర్సింహులు, సత్యనారాయణరెడ్డి, నర్సిములు, మొగులయ్య, సతీష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి ఆగస్టు 18

మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామంతో పాటు వెలికట్ట క్రాస్ రోడ్‌లో మంగళవారం రోజు గౌడ కులస్థులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.మండల అధ్యక్షులు చింతల సాయి బాబా గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో మండల వ్యాప్తంగా ఉన్న గౌడ కుల సంఘాల నాయకులు, కుల బంధువులు పాల్గొని మాట్లాడుతూపాపన్నగౌడ్ ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన బాటలో బహుజనుల ఐక్యతను చాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.

ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి సమావేశంలో క్రీడా పోటీలపై చర్చ

2026--27 విద్యా సంవత్సరానికి వివిధ క్రీడా పోటీల నిర్వహణపై సమగ్ర చర్చ

శంకర్‌పల్లి ఆగస్టు 18 (వుదయం):శంకర్‌పల్లి బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ క్రీడా పోటీల నిర్వహణ, విద్యార్థుల అర్హతలు, పోటీల నిర్వహణ విధివిధానాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా కోకో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడలకు సంబంధించిన పోటీలను పకడ్బందీగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, పీడీలు, పీఈటీలు చర్చించారు. చేవెళ్ల, శంకర్‌పల్లి మండలాలకు చెందిన వివిధ పాఠశాలల పీడీలు, పీ ఈటీలు సమావేశంలో పాల్గొని తమ సూచనలు అందించారు.సమావేశంలో శంకర్‌పల్లి మండల ఎంఈఓ రవీందర్, మారాజుపేట హెచ్ఎం చిన్న కృష్ణారెడ్డి, జోనల్ సెక్రటరీ బి.అరుంధతి పాల్గొన్నారు. అలాగే వివిధ పాఠశాలలకు చెందిన పీడీలు బసవరాజు, పల్లవి, నాగసంధ్య, సరిత, మల్లేష్, ప్రవీణ్, ఆనంద్, అనురాధ, అశోక్ తదితరులు పాల్గొన్నారు. లిటిల్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ సంజు సార్‌తో పాటు పలువురు పీఈటీలు హాజరయ్యారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి మెరుగైన అవకాశాలు కల్పించేలా పోటీలను నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. 2026--27 సంవత్సరంలో నిర్వహించనున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలకు సంబంధించి పాఠశాలల వారీగా విద్యార్థుల ఎంపిక, వయస్సు మరియు ఇతర అర్హతలను పరిశీలించడం, క్రీడా పోటీల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలను అమలు చేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రతి పాఠశాల నుంచి అర్హత కలిగిన విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేలా పీడీలు, పీఈటీలు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశం ద్వారా క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన ప్రణాళికను రూపొందించడంతో పాటు, అన్ని పాఠశాలల సమన్వయంతో పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్ణయించారు.

మానవత్వాన్ని చాటుకున్న మిరియాల ప్రీతం

శేర్లింగంపల్లి 18(ఉదయం ప్రతినిధి) శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని మదీనాగూడలో ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి దినేష్ అనే వ్యక్తి పడిపోవడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే స్థానిక కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిరియాల ప్రీతం హుటాహుటిన హాస్పటల్ కి వెళ్లి చికిత్స పొందుతున్న బాధితున్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా కుటుంబ సభ్యులను ఓదార్చి బాధితునికి అండగా ఉంటానని తెలిపారు. ఇందుకోసం తక్షణ సహాయంగా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి, మనోజ్, అంజి, త్రిలోచన్, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా

చేవెళ్ల,ఆగస్టు18(వుదయం):సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మంగళవారం చేవెళ్ల పట్టణంలోని ఆయన విగ్రహానికి బీజేపీ నాయకులు, గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని,సేవలను స్మరించుకున్నారు.నాయకులు అత్తెల్లి అనంత్ రెడ్డి, వైభవ్ రెడ్డి మాట్లాడుతూ..అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు పాపన్న గౌడ్ అని,ఆయన ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శమని అన్నారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పత్తి సత్యనారాయణ,చేగురి ప్రవీణ్ రెడ్డి, నాగరాజు, శివకుమార్ గౌడ్, కృష్ణారెడ్డి, అభిలాష్ బాబు, బబ్లూ, అంజన్ కుమార్, పురుషోత్తం రెడ్డి,చాకలి శ్రీనివాస్ రాజు, జైసిమహ రెడ్డి, రవి, గౌడ సంఘం నాయకులు రాఘవేందర్ గౌడ్, రాము గౌడ్, తాళ్ల సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను అందుకొని, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన సరిత తిరుపతయ్య

శంకర్‌పల్లి ఆగస్టు 18 (వుదయం) :జన్వాడ గ్రామ మాజీ సర్పంచ్ గౌడిచర్ల లలిత నరసింహా తన కుమార్తె వివాహ వేడుకకు తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్‌తో కలిసి సరిత తిరుపతయ్యను కలిసిన లలిత నరసింహా, వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. కుటుంబ సభ్యుల తరఫున ఆహ్వానం అందించి వివాహ కార్యక్రమ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా సరిత తిరుపతయ్యతో ఆత్మీయంగా మాట్లాడి వివాహ వేడుకకు సంబంధించిన విషయాలను పంచుకున్నారు. లలిత నరసింహా కుటుంబ సభ్యుల తరఫున అందించిన ఆహ్వానాన్ని సరిత తిరుపతయ్య సాదరంగా స్వీకరించారు. ఈ కార్యక్రమం మర్యాదపూర్వకంగా, ఆత్మీయ వాతావరణంలో జరిగింది.ఆత్మీయ భేటీలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్, సరిత తిరుపతయ్య దంపతులకు భగవద్గీత పుస్తకాన్ని బహుకరించారు. భగవద్గీత పుస్తకాన్ని అందజేస్తూ ఆధ్యాత్మికత, ధర్మబద్ధమైన జీవనం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సరిత తిరుపతయ్య వివాహ ఆహ్వానాన్ని స్వీకరించి, లలిత నరసింహా కుమార్తె వివాహం విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. నూతన వధూవరులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పరస్పర అనురాగంతో జీవించాలని ఆమె శుభాకాంక్షలు తెలిపారు. వివాహ బంధంతో కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న వధూవరులకు కుటుంబ సభ్యుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకకు ఆహ్వానించినందుకు లలిత నరసింహాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్వాడ గ్రామ మాజీ సర్పంచ్ గౌడిచర్ల లలిత నరసింహా, చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లలిత నరసింహా మాట్లాడుతూ తమ కుమార్తె వివాహ వేడుకకు సరిత తిరుపతయ్యను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం ఆనందంగా ఉందని తెలిపారు. వివాహానికి ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన సరిత తిరుపతయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భగవద్గీత పుస్తకాన్ని బహుకరించిన బండమీది వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో వివాహ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నూతన వధూవరుల జీవితం ఆనందమయం కావాలని పలువురు ఆకాంక్షించారు.

మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ...

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం నర్సింగ పూర్ గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో శ్రీ లక్ష్మి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి మంగళవారం భూమిపూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు జిల్లా కేంద్రంలో 6కోట్ల రూపాయల నిధులతో ఇందిరా మహిళ శక్తి భవనం నిర్మాణం చేపట్టడం జరిగిందని మహిళల వృత్తి నైపుణ్యానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు ఏటిసి కేంద్రంతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయాని మహిళ డిగ్రీ కళాశాలలో బి ఎస్ సి హెల్త్ సైన్స్ తో ఉద్యోగ అవకాశాలు ఏర్పడనున్నాయని వైద్యానికి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేయనుందని టాస్ ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు అక్షరాస్యత ఉన్నత విద్య అవకాశాలు ఏర్పడతాయన్నారు విద్యాలయాలు మన దేవాలయాలని విద్య తోనే వికాసం విద్యతోనే ఆర్థిక సామాజిక అసమానతలు తొలగుతాయన్నారు గ్రామంలో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ప్లాస్టిక్ నియంత్రణ తో అనేక సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి సర్పంచ్ వంశీ ఉప సర్పంచ్ సంతోష్ సమిండ్ల శ్రీనివాస్ ఎంపిడిఓ రమాదేవి తహసీల్దార్ హకీమ్ ఎంపీఓ రవి బాబు మాజీ సర్పంచులు బాల ముకుందం సరోజన మల్లారెడ్డి నరేష్ సర్పంచులు గంగమల్లయ్య ప్రకాశ్ మాజీ ఎంపీటీసీ లు కూడుకల లక్ష్మణ్ రాజ నర్సయ్య ఏఈ విజయ్ ఏపీఎం రాజు తిరుపతి శేఖర్ రెడ్డి మహిళ సంఘ నాయకులు దివ్య భాగ్య లక్ష్మీ పద్మ గడ్డం లక్ష్మీ వార్డు సభ్యులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

మీ ఊరికి నేను రాను....! ఎందుకు రారు చెప్పాలి...?

నోరు జారిన మిషన్ భగీరథ ఏఈ అభిషేక్ ..

పెద్దపల్లి ఆర్ కే గార్డెన్‌లో మండల సర్వ సభ్య సమావేశంలో రసాభాస.

పెద్దపల్లి ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి) పెద్దపల్లి మండల

సర్వసభ్య సమీక్ష సమావేశంలో భాగంగా మిషన్ భగీరథ ఏ ఈ అభిషేక్ తన పనితీరు గురించి తెలిపారు. అనంతరం గంట రమేష్ రంగాపూర్ సర్పంచ్ తన ఊరి నీటి సమస్య గురించి మాట్లాడుతూన్న క్రమంలో మీ ఊరికి నేను రాను.. నేను మీకు సమాధా చెప్పాను అంటూ చేసిన వ్యాఖ్యలు సమావేశంలో ఒక్కసారి తీవ్ర దుమారాన్ని లేపాయి.పెద్దపల్లి పట్టణంలోని =ఖ గార్డెన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో రంగాపూర్ సర్పంచ్ గంట రమేష్ తన ఆవేదనను వ్యక్తం చేశారు.ఆ ఊరికి నేను రాను"“మండల సర్వ సభ్య సమావేశంలో. రంగాపూర్ గ్రామానికి నేను రాను' అని సమాధానం ఇవ్వడంతో ఒక్కసారీ సమావేశంలో గందరగోళ వాతావరం నెలకొంది.ూజు నిర్లక్యంగా సమాదనం ఇవ్వడమే కాకుండా గతంలోనూ తనపైన కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు అని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులను గౌరవించకపోవడం బాధాకరం అన్నారు.

=ఖ గార్డెన్ సమావేశానికి హాజరైన మండలంలోని పలువురు సర్పంచ్‌లు సర్పంచ్ రమేష్‌కు సంఫీభావం ప్రకటించారు. “ఒక సర్పంచ్‌ను అవమానించడం అంటే అందరూ ప్రజాప్రతినిధులను అవమానించడమే అన్నారు. పెద్దపల్లి సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు సంపత్ రావు ూజు చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు.మిషన్ భగీరథ నిధులు కోట్లలో ఖర్చు చేస్తున్నా, గ్రామాలలో అక్కడక్కడ మంచినీళ్లు అందడం లేదని, అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని సర్పంచ్‌లు మండిపడ్డారు. మండల ప్రత్యేక అధికారి భావ్ సింగ్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ రాజయ్య.. కల్పించుకొని సమస్యను సర్దు మణిగించారు..పెద్దపల్లి =ఖ గార్డెన్‌లో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో మిషన్ భగీరథ ూజు తీరును ఖండిస్తున్న సర్పంచ్ గంట రమేష్ మరియు సర్పంచ్‌లు–

ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్' పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జె.రంగారెడ్డి

పెద్దపల్లి ఆగస్టు –18 (వుదయం ప్రతినిధి):

తెలంగాణ ప్రభుత్వం, బీసీ సంక్షేమ శాఖ ద్వారా 2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకాన్ని ప్రారంభించిందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జె.రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పథకం ద్వారా బీసీ నిరుద్యోగ మహిళలకు 100% సబ్సిడీతో (యూనిట్ ధర: రూ. 12,000/ ఆటోమేటిక్ కుట్టు మిషన్‌ను అందించి, వారిని ఆర్థికంగా ప్రోత్సహించడం పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని, 18 సంవత్సరాల నుండి 55 ఏళ్ల వయస్సు గల బీసీ మహిళలు అర్హులని, రేషన్ కార్డు కలిగి ఉండి ,వార్షిక కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షలకు మించరాదని, ఆసక్తిగల అభ్యర్థులు సెప్టెంబర్ 15 లోపు ఆన్‌లైన్ ద్వారా https://tgobmms.cgg.gov.in/ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని ,?ఒక కుటుంబానికి ఒక యూనిట్ మాత్రమే మంజూరు చేయబడుతుందని, ?ప్రాథమిక అక్షరాస్యత కలిగి ఉండాలని, దరఖాస్తులు అధికంగా వచ్చిన పక్షంలో కనీసం 5వ తరగతి ఉత్తీర్ణతకు ప్రాధాన్యత ఉంటుందని, ?మేరా / మేరు (MERA/MERU) కమ్యూనిటీకి, వితంతువులు, నిరాశ్రయులు, ఒంటరి మహిళలు, అనాథలు, కుట్టు పనిలో నైపుణ్యం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, ?దరఖాస్తులు సంబంధిత ధృవపత్రాల పరిశీలన కొరకు ఎంపీడీఓ / మున్సిపల్ కమిషనర్ / జోనల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని, ?ఆసక్తి గల అర్హులైన మహిళలు గడువు తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి...

ఎంపీ బండి సంజయ్ కి వినతి పత్రాన్ని అందజేసిన కథలాపూర్ మండల బిజెపి నేతలు...

కోరుట్ల ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని మంగళవారం కరీంనగర్ వారి నివాసంలో కలిసి కథలాపూర్ మండల అభివృద్ధి కొరకై ఎంపీ నిధులు ఇవ్వాలని కోరగా శానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీ కి కథలాపూర్ మండల శాఖ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొడిపెల్లి గోపాల్ రెడ్డి సీనియర్ నాయకులు బద్రి సత్యం కథలాపూర్ మహేష్ తెడ్డు మహేష్ తదితరులు పాల్గొన్నారు

భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి...

కొడిమ్యాల తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ...

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు సాదా బైనామా మీసేవ ఫైల్స్ లను పరిశీలించి పెండింగ్ ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు అనంతరం పలు రికార్డులను పరిశీలించారుఅధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించాలని తెలిపారు నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు ఈ తనిఖీలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కొడిమ్యాల తహసీల్దార్ నరేష్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

చందిప్ప గ్రామానికి చెందిన కానిస్టేబుల్ విజయ్ కుమార్ కి అరుదైన గౌరవం....

.ప్యూచర్ సిటీ కమిషనరేట్ సి.పి డా. తరుణ్ జోషి (ఐ.పి.ఎస్) చేతుల మీదుగా “ బెస్ట్ కానిస్టేబుల్ అవార్డు ‘ అందుకున్న విజయ్ కుమార్...

శంకర్ పల్లి ఆగస్టు 18 (వుదయం)శంకర్ పల్లి మండల కేంద్రంలోనీ చందిప్ప గ్రామానికి చెందిన కడకంచి అంజయ్య కుమారుడు విజయ్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్‌గా తన విధుల్లో భాగంగా ఎంతో చురుకుగా వ్యవహరిస్తూ, ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ సీపీ డా. తరుణ్ జోషి ఐపీఎస్ గారి చేతుల మీదుగా రివార్డు అందుకుని ఘనంగా సత్కరించబడటం ఎంతో గర్వకారణం.గతంలో కూడా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో తన ఉత్తమ ప్రతిభకు గాన బెస్ట్ కానిస్టేబుల్ రివార్డ్ అందుకున్నారు.ఇక ముందు కూడా ఇదే విధంగా విధి నిర్వహణలో అంకితభావంతో, నిజాయితీతో సేవలందిస్తూ మరెన్నో ఉన్నత పురస్కారాలు, సత్కారాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. అని గ్రామ ప్రజలు , కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులు

చేవెళ్ల,ఆగస్టు18 (వుదయం)సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా మంగళవారం చేవెళ్ల చౌరస్తాలోని ఆయన విగ్రహానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు జి. మహేందర్ గౌడ్, జె. మహేందర్ గౌడ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి. మహేందర్ గౌడ్ మాట్లాడుతూ..పాపన్న గౌడ్ అణచివేత, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సామాన్య ప్రజల ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు.ఆయన ధైర్యం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.పాపన్న గౌడ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

కొండగట్టు రోడ్డు ప్రమాద ఘటనను పరిశీలించిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్

మల్యాల మండలం ఆగష్టు 18 (వుదయం ప్రతినిది)

కొండగట్టు వద్ద కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారిపై సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ మంగళవారం పరిశీలించారు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్పీ ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు రహదారి పరిస్థితి వాహనాల కదలిక వాహన వేగం తదితర అంశాలపై సంబంధిత పోలీసు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను అన్ని కోణాల్లో విచారించి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు ప్రమాదానికి సంబంధించిన ప్రతి అంశాన్ని పరిశీలించి వాస్తవాలను వెలికితీసే విధంగా దర్యాప్తు చేపట్టాలని అధికారులకు సూచించారు వాహనదారులు అధిక వేగంతో వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు ముందున్న వాహనాలను ఓవర్ టేక్ చేసే సమయంలో జాగ్రత్తగా నడుపుతూ ముందున్న వాహనాలకు తగిన దూరం పాటించాలని ప్రధాన రహదారులపై మరింత అప్రమత్తంగా ప్రయాణించాలని తెలిపారు ఈకార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారి (డిటిఓ) మహమ్మద్ సందాని మల్యాల సీ.ఐ రాజ్ కుమార్ ఎస్ హెచ్ అదికారులు పాల్గొన్నారు

రైతులు విత్తన నమోదును ఆన్లైన్ చేయాలి : వ్యవసాయ అధికారి చంద్రదీపక్

మల్యాల మండలం ఆగష్టు 18 (వుదయం ప్రతినిధి)

మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ మంగళవారం మండల రైతులకు ముఖ్య సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా వానకాలంలో ప్రభుత్వం వరిలో 7 రకాల సన్న రకాలను ప్రోత్సహిస్తున్నట్లు అవి బీపీటీ 5204(సాంబా మసూరి), ఆర్ఎన్ఆర్ 15048(తెలంగాణ సోనా), కేఎన్ఎం 1638, కేఎన్ఎం 7715, డబ్ల్యూ జిఎం 44(సిద్ధి), ఎచ్ఎంటీ సోనా, జై శ్రీ రామ్ మొదలగునవి. ప్రతి రైతు ఏ డీలర్ వద్ద నుండి పైన పేర్కొన్న రకాలను కొనుగోలు చేశారో తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకం మరియు ఫోన్ నెంబర్ ను ఆయా డీలర్ వద్ద ఇచ్చి విత్తన కొనుగోళ్లను ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి తెలిపారు.ఒకవేళ ఏ రైతులు ఐతే పైన పేర్కొన్న 7 రకాలు తమ సొంత విత్తనాలు లేదా వివిధ ప్రభుత్వ వ్యవసాయ పరిశోధన స్థానాల్లో కొనుగోలు చేసిన ఎడల మీ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి స్వీయ ధృవీకరణ పత్రం సమర్పించి విత్తన నమోదును ఆన్లైన్ చేయించుకోగలరు.ఇట్టి అవకాశమును ప్రతి రైతు వినియోగించుకోగలరని కోరారు.

అవగాహన పెంచుకోండి... పరిహారం పొందండి....

జగిత్యాల ఆగస్టు 18 (శ్రీనివాస్ వుదయం ప్రతినిధి) గ్యాస్ ప్రమాదాలు జరిగాయన్న వార్తలు తరుచుగా వింటూనే ఉంటాం ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్న కొన్ని సార్లు దుర్గటనలు చోటు చేసుకుంటూన్నాయి మానవ ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైతం సిలిండర్లను రాయితీపై ఇస్తున్నాయి గ్యాస్ సిలెండర్ ప్రమాదం జరిగితే ఆయిల్ కంపెనీలు లయబిలిటీ ఇన్సూరెన్స్ కింద ఉచితంగా పరిహారం అందజేస్తాయి సరైన అవగాహన లేక పోవడంతో గ్యాస్ కంపెనీ లు సైతం అవగాహన కల్పించకపోవడంతో వినియోగదారులు ఆర్థికంగా నష్టపోతున్నారు మరణిస్తే 6 లక్షల రూపాయల వరకు గాయపడితే ఆస్పత్రి ఖర్చులకు 2 లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం కలిగితే లక్షల రూపాయల వరకు పొందే వీలుంది ప్రమాదం జరిగిన వెంటనే సంబందించిన పోలీస్ స్టేషన్ కు గ్యాస్ ఏజెన్సీ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి

నష్టపరిహారం పొందే విధానం ఇలా...

హరి అశోక్ కుమార్ సీనియర్ న్యాయవాది జగిత్యాల

ప్రమాదం జరిగిన వెంటనే సంబందించిన పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేయించాలి గ్యాస్ కనెక్షన్ ఉన్న కంపెనీకి రాత పూర్వక ఫిర్యాదు చేయాలి గ్యాస్ ఏజెన్సీ అధికారులు ఆయిల్ కంపెనీ ప్రతి నిధులు సంఘటన స్థలానికి వచ్చి క్షేత్ర స్థాయి లో విచారణ జరుపుతారు ఏ కారణంతో ప్రమాదం జరిగిందనే విషయంలో నిషిత పరిశీలన చేస్తారు విచారణ అనంతరం ఎఫ్ఐఆర్ కాపీ మరణిస్తే పోస్టు మార్టము రిపోర్ట్ మరణ ధ్రువపత్రం గాయపడితే మెడికల్ బిల్లులు డిస్చార్జ్ సమ్మరీ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఆస్తి నష్టం కలిగితే ఫోటోలు అంచనా పత్రాలు అందించాల్సి కంపెనీకి ఉంటుంది కంపెనీ భీమా సంస్థ పరిశీలన అనంతరం బాధితులకు లేదా నామినీ లకు పరిహారం అందజేస్తారు

జర్నలిస్టుల గళం.. టీయూడబ్ల్యూజే హెచ్-143

- అర్హులైన జర్నలిస్టులకు నివేషణ స్థలాల కోసం ఉద్యమం.
- పెండింగ్ లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల సమస్యను పరిష్కరించాలి.
- హక్కులు, సంక్షేమం, వృత్తి స్వేచ్ఛ కోసం నిరంతర పోరాటం.
- జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా.

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి) : జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమం, స్వేచ్ఛ పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజే హెచ్-143 నిరంతరం పోరాడుతుందని జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా అన్నారు. అల్లం నారాయణ, మారుతి సాగర్ల సారథ్యంలో సిరిసిల్ల పట్టణంలో మంగళవారం నిర్వహించిన యూనియన్ సభ్యత్వ నవోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు జర్నలిస్టులకు నివేశన స్థలాలు, హెల్త్ కార్డులు కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో వివిధ కారణాల చేత అనువులు బాసిన జర్నలిస్టు ల కుటుంబాలకు మీడియా అకాడమీ ద్వారా ఆర్థిక సహాయం, పెన్షన్ అందించే కార్యక్రమంలో సంఘం ముందుండి పనిచేస్తుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ టీయూడబ్ల్యూజే హెచ్-143 అధ్యక్షుడిగా పరకాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా రఘువీర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను జిల్లా కమిటీ, సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. యూనియన్ బలోపేతంతో పాటు సభ్యుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామని నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను ఐక్యంగా పరిష్కరించేందుకు ముందుండి పనిచేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల ప్రవీణ్ కుమార్, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి సామల గట్టు, కోశాధికారి సయ్యద్ ఖలీమ్, ఉపాధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సల్మాన్, మల్లికార్జున్, దారం కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు కంటాల విజయ్, మాజీ పట్టణ అధ్యక్షుడు రామనాధం సీనియర్ పాత్రికేయులు చిలుక సత్యనారాయణ, నాగరాజు, బి. శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్, భాస్కర్, రఫీ, అస్లాం లతో పాటు జిల్లా నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

లక్ష్యాలను సాధించేలా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలి

జిల్లా వైద్యాధికారి డా. వెంకటి

నిజాంసాగర్ ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి) ప్రతి ఆరోగ్య కార్యక్రమాల్లో లక్ష్యాలను సాధించేలా సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ వెంకటి అన్నారు. నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ ప్రాథమిక సహకార సంఘం ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జిల్లా వైద్యారోగ్య అధికారి డా. వెంకటి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిజాంసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నిజాంసాగర్, పిట్లం, మహమ్మద్‌నగర్ మండలాలకు చెందిన ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, పర్యవేక్షకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు, పురోగతిని అధికారులు సమీక్షించారు. ముఖ్యంగా గర్భిణీల నమోదు, వ్యాధి నిరోధక టీకాలు, ఎన్‌సీడీ స్క్రీనింగ్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య తదితర అంశాలపై ప్రతి ఆశా కార్యకర్త, ఆరోగ్య సిబ్బందిని కార్యక్రమాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య అధికారి డా. వెంకటి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత సమర్థవంతంగా అందేలా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఇతర ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గర్భిణీలను సకాలంలో గుర్తించి నమోదు చేయడంతో పాటు వారికి అవసరమైన వైద్య సేవలు, పరీక్షలు అందేలా చూడాలని తెలిపారు. చిన్నారులకు నిర్ణీత సమయానికి వ్యాధి నిరోధక టీకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎన్‌సీడీ స్క్రీనింగ్‌ను విస్తృతంగా చేపట్టి, అనుమానిత కేసులను గుర్తించి తదుపరి వైద్య సేవలకు రిఫర్ చేయాలని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా గర్భిణీలకు ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఆరోగ్య కార్యక్రమం పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను సాధించాలని డా. వెంకటి సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఆరోగ్య శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డా. రోహిత్ కుమార్, ఇన్‌చార్జ్ డీఐఓ, ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్ డా. షోయల్, హెచ్ఈఓలు వెంకటమారాయణ, మధుసూదన్, భూమయ్య, సంబంధిత హెల్త్ సూపర్‌వైజర్లు, జిల్లా వైద్యారోగ్య శాఖ సిబ్బంది సిద్దు, గౌస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి ఆగస్టు 18 (వుదయం విలేకరి) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మెట్టుపల్లి పట్టణంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన చేసిన పోరాట ఫలితంగానే ఆయనకు నేడు ఇంత గొప్ప పేరు ప్రఖ్యాతులు వచ్చాయన్నారు ఈకార్యక్రమంలో మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార నవీన్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎండి రైసోద్దీన్ మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు గౌడ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బాధితులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ ఆగస్టు 18 (వుదయం విలేకరి) మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన పెరుమాళ్ళ రాజేందర్ గౌడ్ తోట నారాయణ సింగారపు రాజేందర్ లు ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందగా మంగళవారం వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ పరామర్శలో మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య నల్ల రాజన్న పుంద్ర శ్రీనివాస్ మరిపెల్లి మల్లయ్య నందు ఎర్ర భూమయ్య ఇట్టడి నారాయణరెడ్డి కొప్పెల రవిపుంద్ర లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

తాటిపల్లి గురుకులంలో ఎచ్ పి వి టీకా కార్యక్రమం..!!

మల్యాల మండలం ఆగష్టు 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గురుకులంలో మంగళవారం ఎచ్ పి వి టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. నరేంద్ర రావు మరియు మల్యాల మెడికల్ ఆఫీసర్ డా. అస్మా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సిఎచ్వో డి. జ్యోతి, సూపర్‌వైజర్ శ్రీనివాస్, మల్యాల హెల్త్ సూపర్‌వైజర్ రమణమ్మ, మల్యాల ఆరోగ్య శాఖకు చెందిన సహాయక సిబ్బంది పాల్గొని సహకారాన్ని అందించారు. ఈ టీకా కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ మానస మరియు నర్సింగ్ ఆఫీసర్ సుజాత సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఎచ్ పి వి టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు, ఆరోగ్య పరిరక్షణలో టీకాల పాత్రను వివరించారు.

ఓబులాపూర్ గ్రామ శివారులోని పేకాట స్థావరంపై పోలీసుల దాడి

8 మంది పట్టివేత..!!

మల్యాల మండలం ఆగష్టు 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మల్యాల మండల పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, ఒబులాపూర్ గ్రామ శివారులోని కొందరు వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టుకొని పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందగా వెంటనే మల్యాల ఎస్ఐ.సందీప్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి, పేకాట ఆడుతున్న ఓబులాపూర్ గ్రామానికి చెందినా 8 మంది వ్యక్తులను పట్టుకొని, అదుపులోకి తీసుకొని దర్యాప్తులో వారిని విచారణ నిర్వహించి, వారి నుండి రూ.6,780/- నగదు మరియు పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా పేకాట నిర్వహించడం, డబ్బులు పందెంగా పెట్టి జూదం ఆడడం చట్టరీత్యా నేరమని మల్యాల పోలీసులు హెచ్చరించనైనది. ఇలాంటి అసాంఘిక మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

పోలీస్ అధికారుల సంఘానికి నూతన కార్యవర్గం

- అధ్యక్షుడిగా ఎస్.గోపాల్.. కార్యదర్శిగా కె.నాగేశ్వరరావు.
- నూతన కార్యవర్గానికి ఎస్పీ మహేష్ బి.గితే అభినందనలు.

రాజన్న సిరిసిల్ల ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఎన్నికల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు,జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు ఎన్నికల నోడల్ అధికారి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఆర్ఐ అడ్మిన్ పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాన్ని ఎస్పీ మహేష్ బి.గితే పరిశీలించి, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నోడల్ అధికారి, ఎన్నికల నిర్వహణ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నూతన కార్యవర్గం..అధ్యక్షుడు: ఎస్.గోపాల్ (వేములవాడ టౌన్ కానిస్టేబుల్)

ఉపాధ్యక్షులు: వి.రవి (స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్), వెంకట్రాజం (వేములవాడ రూరల్ ఎస్ఐ)

కార్యదర్శి: కె.నాగేశ్వరరావు (సిరిసిల్ల రూరల్ సీఐ)

సంయుక్త కార్యదర్శి: డి.శ్రీనాథ్ రాజ్ (గంభీరావుపేట కానిస్టేబుల్),ఆర్గనైజింగ్ కార్యదర్శి: ఎం.ప్రకాష్ (స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్)కోశాధికారి: ఏ.వేణు (జిల్లా పోలీస్ కార్యాలయం)**కార్యవర్గ సభ్యులు..** కె.గోపాల్ (ముస్తాబాద్), ఏ.శ్రీనివాస్ (ఎల్లారెడ్డిపేట), ఏ.సుధాకర్ (బోయినపల్లి), పద్మ (తంగళ్లపల్లి హెడ్ కానిస్టేబుల్), గడ్డం మహేష్ (ఆర్మ్డ్ రిజర్వ్), బి.తిరుపతి (ఆర్మ్డ్ రిజర్వ్) ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అభినందించారు, సంఘం సభ్యుల సంక్షేమం, పోలీస్ శాఖలో సమన్వయం కోసం నూతన కార్యవర్గం సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను మంగళవారం పెద్దపల్లి--మంథని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప యోధుడన్నారు. సామాన్య ప్రజలను ఏకం చేసి సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అణగారిన వర్గాలకు ధైర్యం, ఆత్మవిశ్వాసం కల్పించిన పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సమాన హక్కులు, గౌరవంతో జీవించేలా కృషి చేయడమే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన చూపిన ధైర్యం, సామాజిక చైతన్యం, ప్రజా సంక్షేమ దృక్పథాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పాపన్న గౌడ్ చరిత్రను భావితరాలకు అందించేందుకు ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడంతో పాటు ఆయన జీవిత చరిత్రను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవపూర్ సర్పంచ్ చామంతి శ్రీకాంత్, గౌడ సంఘం బిఆర్ఎస్ నాయకులు కొయ్యడ సతీష్ గౌడ్, బాలసాని ఈశ్వర్ గౌడ్ , పడాల సతీష్ గౌడ్, సలేంద్ర రాములు, విక్రమ్ గౌడ్, మెడగొన శ్రీకాంత్ గౌడ్, మెట్టు సమ్మయ్య గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

సెప్టెంబరు 1 నుంచి నిలవనున్న పార్థివ వాహనాలు

- రెండేళ్లుగా నిలిచిన ప్రభుత్వ నిధులు
- బకాయిలతో నిర్వహణ సంస్థ చేతులెత్తేసే పరిస్థితి
- అందని వేతనాలు, డీజిల్‌కూ అందని వైనం
- పేదలకు తప్పని ప్రైవేటు దోపిడీ భారం

జగిత్యాల ఆగస్టు 18(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తూ కన్నుమూసిన నిరు పేదల మృతదే హాలను ఉచితంగా వారి స్వగ్రామాలకు చేర్చేందుకు ఉద్దేశించిన ఉచిత పార్థివ వాహన సేవలు సెప్టెంబరు 1 నుంచి నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది.నిధుల విడుదలలో ప్రభుత్వ నిర్లక్ష్యం,రెండే ళ్లుగా పేరుకుపోయిన బకాయిల కార ణంగా నిర్వహణ సంస్థ చేతులె త్తేసే స్థితికి చేరుకుంది.ప్రభుత్వం తక్షణమే స్పందించి నిధులు విడుదల చేయకపో తే, వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఈ సేవలను పూర్తిగా నిలిపివేస్తున్న ట్లు సదరు కార్పొరేట్ నిర్వహణ సంస్థ ప్రభుత్వానికి ముందస్తు నోటీసు ఇచ్చినట్లు తెలిసింది.?ఆపద్బాంధవు డిలా ఆదుకున్న సేవలుప్రభుత్వ దవాఖానాల్లో ప్రాణాలు కోల్పోయిన పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి ప్రైవేటు అంబులెన్సుల నిర్వాహకులు వేల రూపాయలు దండుకుంటున్నార న్న ఉద్దేశంతో 2016 నవంబర్‌లో ప్రభు త్వం 50 వాహనాలతో ఈ ఉచిత పార్థి వ వాహనాల వ్యవస్థను ప్రారంభించిం ది. ఒక ప్రముఖ కార్పొరేట్ సంస్థకు టెండర్ ద్వారా బాధ్యతలు అప్పగించి, నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భారం లేకుండా సురక్షితంగా మృతదేహాలను ఇళ్లకు చేర వేస్తున్నారు.గత రెండేళ్లుగా పార్థివ వాహన నిర్వహణకు అవసర మైన నిధులను ప్రభు త్వం విడుదల చేయకపోవడం తో సమస్య తీవ్రరూపం దాల్చిం ది.ఈ వాహనాల్లో డ్రైవర్లుగా, సహాయకులుగా పనిచేస్తున్న పేద కార్మి కులకు నెలల తరబడి జీతాలు అంద డంలేదు.ప్రతి నెలా ఒకటో తేదీనే వేత నాలు చెల్లిస్తామన్న ప్రభుత్వ ప్రకటన లు వీరి విషయంలో కాగితాలకే పరి మితమయ్యాయి.డీజిల్ బిల్లులు చెల్లించలేక, టైర్లు, ఇతర ఇంజిన్ మరమ్మతుల ఖర్చులు భరించలేక నిర్వహణ సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షో భంలో కూరుకుపోయింది.?108,102 సేవలకూ తప్పని నిధుల కొరత

కేవలం పార్థివ వాహనాలే కాకుం డా, అత్యవసర వైద్య సేవలు అందించే 108, గర్భిణులను చేరవేసే 102 అంబులెన్స్ సర్వీసుల నిర్వహణకు కూడా ప్రభుత్వ నిధుల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతోందని సమాచా రం.ఇదే పరిస్థితి కొన సాగితే భవిష్య త్తులో అత్యవస ర ఆరోగ్య సేవలు సైతం స్తంభిం చిపోయే ప్రమాదం ఉందని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు.?పుట్టెడు దుఃఖంలో ఉన్న నిరుపేద కుటుంబాలను ప్రైవే టు అంబులెన్సుల దోపిడీకి గురికాకుండా కాపాడాలంటే, ప్రభుత్వం వెంటనే స్పందించి పేరుకుపోయిన బకాయిల ను విడుదల చేసి పార్థివ వాహన సేవలు నిరంతరాయంగా కొన సాగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రావణ మాసం కోరుట్ల డిపో నుండి ప్రత్యేక పుణ్యక్షేత్ర యాత్రలు...

కోరుట్ల ఆగస్టు 18 (వుదయం ప్రతినిధి) శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం టిజిఎస్ ఆర్టిసి కోరుట్ల డిపో ఆధ్వర్యంలో 3 రోజుల ప్రత్యేక పుణ్యక్షేత్ర యాత్రను నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు ఇట్టి ప్రత్యేక యాత్రలో భాగంగా బీదర్ శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి గానుగాపూర్ శ్రీ దత్తాత్రేయ స్వామి కొల్హాపూర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారు పండరిపూర్ శ్రీ పాండురంగ స్వామి తూల్జాపూర్ శ్రీ తుల్జాభవాని అమ్మవారి పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకునే అవకాశం కల్పించారు ఇట్టి యాత్ర తేది 22 8 2026 శనివారం రాత్రి కోరుట్ల నుండి బయలుదేరి 25 8 2026 మంగళవారం రాత్రి తిరిగి కోరుట్ల కు చేరుకునే విధంగా ఏర్పాటు చేశారు యాత్రికుల సౌకర్యార్థం సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేయడంతో పాటు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం రాత్రి టిఫిన్ సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు ఒక్కొక్కరికి యాత్ర చార్జీ 4 వేల రూపాయలు మాత్రమే యాత్రకు సంబంధించిన వివరాలు రిజర్వేషన్ల కోసం 99639 61503, 94404 85576 నంబర్లలో సంప్రదించాలని కోరారు మరిన్ని వివరాల కోసం డిపో మేనేజర్ 99592 25928 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు ఆర్టీసీ ప్రయాణం సురక్షితం శుభప్రదం సుఖవంతం అని పేర్కొంటూ భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పవిత్ర పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని టిజిఎస్ ఆర్టిసి కోరుట్ల డిపో అధికారులు కోరారు